RNI No. APTEL/2009/28868

# సిటిజన్ టైమ్స్

ప్రజా సమస్యలపై పోరాటమే మా లక్ష్యం

తెలుగు దినపత్రిక

CITIZEN TIMES TELUGU DAILY



సంపుటి :18 | సంచిక : 289 | సంపాదకులు : కంచర్ల సందీప్ కుమార్ | ప్రచురణ : విశాఖపట్నం | 25-8- 2026 | పేజీలు : 8 | వెల : 2/- రూ ॥

VOLUME: 18 | ISSUE : 289 | EDITOR:KANCHERLA SANDEEP KUMAR | PUBLISHED: VISAKHAPATNAM | 25-8-2026 | PAGES: 8 | PRICE : 2/- RS

## రైతులే పారిశ్రామికవేత్తలు కావాలి..

# గౌర్మే పాప్‌కార్న్ ఒక విప్లవం

దేశంలో తొలి నాన్-జీఎంఓ పాప్‌కార్న్ విత్తనాన్ని అభివృద్ధి చేసిన గోర్మే సంస్థ

సీడ్ ను ఆవిష్కరించిన ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, సీఎం చంద్రబాబు

11 ఏళ్లలో 69% మార్కెట్ వాటాతో గోర్మే అద్భుత విజయం సాధించిందన్న సీఎం

రైతులను పారిశ్రామికవేత్తలుగా చూడటమే తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం

ఫుడ్ ప్రాసెసింగ్‌పై యువత దృష్టి పెట్టాలని చంద్రబాబు పిలుపు

చింతలపూడి పథకం పూర్తి చేసి నూజివీడు రూపురేఖలు మారుస్తామని హామీ

**ఏలూరు, సిటిజన్ టైమ్స్**

వ్యవసాయాన్ని కేవలం జీవనోపాధిగా కాకుండా ఒక ఆర్థిక శక్తిగా చూడాలని, రైతులను పారిశ్రామికవేత్తలుగా మార్చాలన్నదే తమ ప్రభుత్వ విధానమని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. దేశంలోనే మొట్టమొదటి నాన్-జీఎంఓ పాప్‌కార్న్ హైబ్రిడ్ విత్తనాన్ని అభివృద్ధి చేసిన 'గౌర్మే పాప్‌కార్నికా' సంస్థ ఒక వినూత్న విప్లవానికి శ్రీకారం చుట్టిందని ఆయన కొనియాడారు. ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్‌తో కలిసి నూజివీడు సమీపంలోని ముసునూరులో జరిగిన

తరువాయి 2లో..






గుజరాత్ సీఎంకు అనుమతి ఇచ్చి..

నన్ను అడ్డుకుంటారా?: సీఎం రేవంత్ రెడ్డి

భాజపా నేతలు నా పర్యటనపై తప్పుదోవ పట్టించారు!

'రాజకీయ కారణం' అంటే ఏమిటి?

నన్ను అడ్డుకున్నా.. లక్ష్యాన్ని అడ్డుకోలేరు

తెలంగాణపై గుజరాత్ ఆధిపత్యాన్ని ఖండించాలి

**హైదరాబాద్, సిటిజన్ టైమ్స్**

వికసిత్ భారత్ లక్ష్యంగా తెలంగాణ రైజింగ్ 2047 పేరిట పెట్టుబడుల ఆకర్షణకు తలపెట్టిన తన అమెరికా పర్యటనను కేంద్రం అడ్డుకోవడంపై సీఎం రేవంత్ రెడ్డి(జవీ =వఋుత్ష్ర =వససఎ) తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. గుజరాత్ సీఎంకు అనుమతి ఇచ్చి.. తెలంగాణ సీఎం పర్యటనకు నిరాకరించడం 4కోట్ల తెలంగాణ ప్రజలకు జరిగిన అవమానం అన్నారు. ఇది స్పష్టమైన రాజకీయ వివక్ష, రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకోవడమేనన్నారు. వైబ్రెంట్ గుజరాత్ పేరుతో ఆ రాష్ట్ర సీఎం అమెరికాలో ర్యాలీలు చేశారని, పెట్టుబడుల కోసం ఎనిమిది రోజులు అక్కడ పర్యటించిన విషయాన్ని ఈ సందర్భంగా రేవంత్ గుర్తు చేశారు. గుజరాత్ సీఎంకు అనుమతి ఇచ్చి.. తమ పర్యటనను ఎందుకు అడ్డుకున్నారో కేంద్రం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్రం పదే పదే తెలంగాణ వ్యతిరేక భావజాలాన్ని ప్రదర్శిస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రానికి వచ్చే పెట్టుబడులను గుజరాత్‌కు మళ్లించుకొనేందుకు కుట్రలు

తరువాయి 2లో..

## అయోధ్యలో చేపల కూర చిచ్చు.. బీజేపీ, కాంగ్రెస్ మాటల యుద్ధం

అయోధ్య కాంగ్రెస్ విందులో చేపల కూరపై రాజకీయ దుమారం

మత విశ్వాసాలను దెబ్బతీశారంటూ బీజేపీ, సీఎం యోగి ఫైర్

సమస్యల నుంచి దారి మళ్లించేందుకేనని కాంగ్రెస్ ఎదురుదాడి

తాను చేపలు తిన్నట్లు నిరూపిస్తే రాజీనామా చేస్తానన్న అజయ్ రాయ్

**న్యూస్ డెస్క్, సిటిజన్ టైమ్స్**

అయోధ్యలో కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేసిన ఒక విందు కార్యక్రమం ప్రస్తుతం తీవ్ర రాజకీయ దుమారానికి దారి తీసింది. ఈ విందులో చేపల కూర వడ్డించడమే వివాదానికి కేంద్రబిందువుగా మారింది. ఈ వ్యవహారంపై అధికార బీజేపీ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పిస్తుండగా, కాంగ్రెస్ పార్టీ కూడా వాటిని అంతే దీటుగా తిప్పికొడుతోంది. ఉత్తరప్రదేశ్ కాంగ్రెస్ నూతన అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన అజయ్ రాయ్‌కు స్వాగతం పలికేందుకు అయోధ్యలో ఈ

తరువాయి 2లో..



## ఏపీకి ఉపరాష్ట్రపతి.. స్వాగతం పలికిన నారా లోకేశ్

ఏలూరు జిల్లాలో పర్యటిస్తున్న భారత ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్

దేశంలోనే తొలి నాన్-జీఎంఓ పాప్‌కార్న్ మొక్కజొన్న విత్తనాన్ని ఆవిష్కరించనున్న ఉపరాష్ట్రపతి

ఈ కార్యక్రమంలో పాల్గొననున్న గవర్నర్ అబ్దుల్ నజీర్, సీఎం చంద్రబాబు నాయుడు

ఇది రైతులకు మేలు చేకూర్చే కీలక ముందడుగు అన్న మంత్రి నారా లోకేశ్

ఉపరాష్ట్రపతి రాక సందర్భంగా ఏలూరు, కృష్ణా జిల్లాల్లో పటిష్ట భద్రతా ఏర్పాట్లు

**ఏలూరు, సిటిజన్ టైమ్స్**

భారత ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ సోమవారం ఆంధ్రప్రదేశ్‌లో పర్యటిస్తున్నారు. ఏలూరు జిల్లా ముసునూరు మండలంలో ఏర్పాటు చేసిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో ఆయన పాల్గొనేందుకు విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయనకు గన్నవరం విమానాశ్రయంలో మంత్రి నారా లోకేశ్ స్వాగతం పలికారు. ఈ పర్యటనలో రాష్ట్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా పాలుపంచుకోనున్నారు. వివరాల్లోకి వెళితే, ముసునూరు గ్రామంలోని గౌర్మెట్ పాప్‌కార్న్ పరిశ్రమ ప్రాంగణంలో ఈ కార్యక్రమం జరగనుంది. ఈ సందర్భంగా, ఆ సంస్థ ఆధ్వర్యంలో అభివృద్ధి చేసిన దేశంలోనే మొట్టమొదటి నాన్-జీఎంఓ (జన్యుపరంగా మార్పు చేయని) పాప్‌కార్న్ మొక్కజొన్న హైబ్రిడ్

తరువాయి 2లో..



## వారానికి ఐదురోజుల కోసం సమ్మె.. వరుసగా 4రోజులు బ్యాంకులకు సెలవులు



**న్యూస్ డెస్క్, సిటిజన్ టైమ్స్**

దేశవ్యాప్తంగా అన్ని బ్యాంకుల్లో 5 రోజుల పని విధానాన్ని వెంటనే అమలు చేయాలంటూ బ్యాంక్ యూనియన్ల ఐక్య వేదిక ఆధ్వర్యంలో సిబ్బంది డిమాండ్ చేస్తున్నారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఈ డిమాండ్‌ను నెరవేర్చుకునేందుకు సెప్టెంబర్ 11న దేశవ్యాప్త సమ్మెకు పిలుపునిచ్చారు. ఆ రోజున సమ్మె జరిగితే.. బ్యాంకు కార్యకలాపాలకు వరుసగా నాలుగురోజుల పాటు అంతరాయం

తరువాయి 2లో..

## మండుతున్న ఉల్లిధరలు.. 'కందా ఎక్స్‌ప్రెస్'లు నడపాలని కేంద్రం నిర్ణయం

దేశవ్యాప్తంగా కొండెక్కిన ఉల్లి ధరలు

ధరల నియంత్రణకు

కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక రైళ్ల ఏర్పాటు

మహారాష్ట్ర నుంచి ఢిల్లీ, చెన్నై వంటి

నగరాలకు బఫర్ స్టాకుల తరలింపు

సోమవారం నుంచి 'కందా ఎక్స్‌ప్రెస్' పేరుతో రైళ్ల సేవలు

మహారాష్ట్రలో ఖరీఫ్ పంట తగ్గడమే

ధరల పెరుగుదలకు ప్రధాన కారణం



**న్యూస్ డెస్క్, సిటిజన్ టైమ్స్**

దేశవ్యాప్తంగా ఉల్లి ధరలు అమాంతం పెరిగిపోయి సామాన్యుడికి చుక్కలు చూపిస్తుండటంతో, వాటిని అదుపులోకి


తరువాయి 2లో..

## కాకినాడ బీచ్‌లో యువకుల గల్లంతు.. గాలింపు ముమ్మరం చేయాలన్న పవన్ కల్యాణ్

కాకినాడ బీచ్‌లో సముద్ర స్నానానికి వెళ్లి ఇద్దరు యువకులు గల్లంతు

ఘటనపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసిన ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్

**కాకినాడ, సిటిజన్ టైమ్స్**



తూర్పు గోదావరి జిల్లా కాకినాడ సమీపంలోని సముద్ర తీరంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. సరదాగా సముద్ర స్నానానికి వెళ్లిన నలుగురు యువకుల్లో ఇద్దరు భారీ అలల ఉధృతికి గల్లంతయ్యారు. మరో ఇద్దరు ప్రాణాలతో సురక్షితంగా బయట పడ్డారు. గల్లంతైన యువకుల కోసం గాలింపు చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఈ ఘటనపై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పిఠాపురం ఎమ్మెల్యే పవన్ కల్యాణ్ తీవ్ర దిగ్భ్రాంతి, ఆందోళన వ్యక్తం చేశారు. సోమవారం ఉదయం ఆయన జిల్లా ఎస్పీతో ఫోన్‌లో మాట్లాడి ఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు. గల్లంతైన యువకుల ఆచూకీ కోసం గాలింపు చర్యలను తక్షణమే ముమ్మరం చేయాలని ఆదేశించారు. గజ ఈతగాళ్లు, ప్రత్యేక రెస్క్యూ బృందాలతో పాటు మెరైన్ పోలీసులు, కోస్ట్ గార్డ్, స్థానిక

తరువాయి 2లో..

## చంద్రబాబు నిజమైన జాతీయవాది.. అభివృద్ధిని ఆటంకపరచరు: ఉపరాష్ట్రపతి ప్రశంసలు


ముఖ్యమంత్రి చంద్రబాబుపై ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ ప్రశంసలు

రాష్ట్ర ప్రగతిని కాంక్షించే జాతీయవాది అంటూ కితాబు

ముసునూరులో నాన్-జీఎంఓ పాప్‌కార్న్ విత్తన రకాన్ని ఆవిష్కరించిన ఉపరాష్ట్రపతి

రైతులే దేశానికి వెన్నెముక అని స్పష్టం చేసిన రాధాకృష్ణన్

ఒక రైతు విజయాన్ని ఉదాహరణగా చూపుతూ తన అనుభవాన్ని పంచుకున్న వైనం



**ఏలూరు, సిటిజన్ టైమ్స్**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ఒక నిజమైన జాతీయవాది అని, అదే సమయంలో రాష్ట్ర అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తారని భారత ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ కొనియాడారు. ఆయన జాతీయవాదం రాష్ట్ర ప్రగతికి ఏమాత్రం అడ్డురాదని, ఇదే ఆయనలోని గొప్పతనమని ప్రశంసించారు. ఏలూరు జిల్లా ముసునూరులో జరిగిన నాన్-జీఎంఓ హై ఎక్స్‌పాన్షన్ పాప్‌కార్న్ హైబ్రిడ్ విత్తన ఆవిష్కరణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ చంద్రబాబు పాలనా దక్షతపై ప్రశంసల జల్లు కురిపించారు. ముసునూరు గ్రామాన్ని ఒక విజయగాథగా తీర్చిదిద్దినందుకు ముఖ్యమంత్రి

తరువాయి 2లో..

# ఎడిటోరియల్

## బీజేపీలో హాట్ టాపిక్ ఇద్దరికి కేంద్ర మంత్రి పదవులు ?

తెలంగాణా బీజేపీకి జాతీయ కార్యవర్గం పదవుల విషయంలో అన్యాయం జరిగింది అన్న భావన ఉంది. గతంలో పదవులు నిర్వహించిన వారికి కూడా ఈసారి అవకాశం దక్కలేదు సరికదా కొత్త వారిని ఎవరినీ తీసుకోలేదు. దీంతో తెలంగాణా బీజేపీ నేతలు లేకుండా బీజేపీ జాతీయ కార్యవర్గం కూర్పు జరిగిపోయింది. అదే సమయంలో ఏపీకి మంచి ప్రాధాన్యత ఇచ్చారు. ఏపీ కంటే తెలంగాణాలోనే బీజేపీకి బలం ఉంది. ఎనిమిది మంది ఎంపీలు ఎనిమిది మంది ఎమ్మెల్యేలు ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్న తెలంగాణాలో బలమైన నాయకులు ఎంతో మంది ఉన్నారు. 2028 ఎన్నికల్లో తెలంగాణాలో అధికారంలోకి రావాలని గట్టిగా తలపోస్తున్న కమల నాధులు ఇలా ఎందుకు చేశారు అని తెలంగాణా బీజేపీ నేతలు అంతా తీవ్రంగా చర్చిస్తున్నారు. బీజేపీలో అంతర్మధనం పెద్ద ఎత్తున సాగుతోంది. అయితే అంతలోనే తేరుకుని ఉందిలే మంచి కాలం అని బీజేపీ నేతలు తమకు తాముగా చెప్పుకుంటున్నారు. పెద్ద పదవులు ఇచ్చేందుకే ఇలా చేశారు అని సర్ది చెప్పుకుంటున్నారు. ఇంతకీ ఆ పెద్ద పదవులు ఏమిటి అంటే కేంద్ర మంత్రి వర్గ విస్తరణ తొందరలో జరగబోతోంది కాబట్టి అందులో కచ్చితంగా మరో రెండు బెర్తులు తెలంగాణాకు దక్కుతాయని భారీ ఆశలను బీజేపీ నేతలు పెంచుకుంటున్నారు. పార్టీ పదవులు దక్కపోవడం వెనక ఇదే కారణం అయి ఉంటుందని అంచనాకు వస్తున్నారు. అదే జరిగితే తమకు దశ తిరిగినట్లే అని కూడా వారు ఊహించుకుంటున్నారని ప్రచారం సాగుతోంది. బీజేపీకి దక్షిణాన కర్ణాటక తరువాత తెలంగాణాలోనే ఆశలు ఎక్కువగా ఉన్నాయని కూడా అంటున్నారు. దక్షిణాదికి గేట్ వేగా తెలంగాణాను బీజేపీ పెద్దలు పదే పదే చెబుతూ వచ్చారని అంటున్నారు. ఇక జీహెచ్ఎంసీ ఎన్నికలు ఉన్నాయని 2028లో అసెంబ్లీ ఎన్నికలు 2029లో లోక్ సభ ఎన్నికలు ఉన్నాయని కూడా అంటున్నారు. దాంతో బీజేపీ బలపడాలి అంటే మరింత మందికి కేంద్ర మంత్రి పదవులు లభిస్తాయని కూడా లెక్క వేసుకుంటున్నారు. ఇదిలా ఉంటే కేంద్ర మంత్రి పదవుల రేసులో మహబూబ్ నగర్ ఎంపీ మాజీ రాష్ట్ర మంత్రి డీకే అరుణ ముందు వరుసలో ఉన్నారని అంటున్నారు. ఆమెకు తాజాగా ప్రకటించిన జాతీయ కార్యవర్గంలో జాతీయ ఉపాధ్యక్ష పదవిని తీసేశారు. దాంతో ఆమెకు కేంద్ర మంత్రి పదవి ఇస్తారనడానికి ఇది సంకేతంగా చెబుతున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిది కూడా ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కావడంతో పాటు అదే సామాజిక వర్గానికి అదే జిల్లాకు చెందిన అరుణకు కేంద్ర మంత్రి పదవి ఇస్తే కనుక తప్పనిసరిగా బీజేపీ అక్కడ పుంజుకుంటుందని కేంద్ర పెద్దలు భావిస్తున్నారు అని విశ్లేషిస్తున్నారు. దాంతో ఎపుడు విస్తరణ జరిగినా అరుణకు పదవి ఖాయమని అంటున్నారు. అంతే కాదు బీఆర్ఎస్ లో పునాది నుంచి ఉన్న మాజీ రాష్ట్ర మంత్రి ఈటెల రాజేందర్ బీజేపీలో చేరి ఎమ్మెల్యేగా ఒకసారి ఎంపీగా ఒకసారి నెగ్గారు. బలమైన బీసీ సామాజిక వర్గానికి చెందిన ఈటెల రాజేందర్ కి కేంద్ర మంత్రి పదవి ఇస్తే బీసీ వర్గాలు చేరువ అవుతాయని కేంద్ర పెద్దలు చూస్తున్నారు అని అంటున్నారు. అంతే కాదు బీఆర్ఎస్ నుంచి మరింత మందిని ఈ వైపుగా ఆకర్షించేందుకు వీలు అవుతుందని కూడా అంచనా కడుతున్నారు. ఒక వేళ ఏ కారణం చేతనైనా ఆయనకు పదవి ఇవ్వకపోతే నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ కి కేంద్ర మంత్రి పదవి దక్కడం ఖాయమని అంటున్నారు. ఆయన కూడా బలమైన బీసీ సామాజిక వర్గానికి చెందిన వారు అని అంటున్నారు. ఫైర్ బ్రాండ్ గా పేరున్న ఆయనకు ఇస్తే జిల్లాలో మరింతగా బీజేపీ బలపడడంతో పాటు కాంగ్రెస్ నుంచి నేతలను ఆకట్టుకోవడం సులువు అవుతుందని కూడా భావిసున్నారుట. మొత్తానికి తెలంగాణా బీజేపీలో కేంద్ర మంత్రి పదవుల మీద హాట్ డిస్కషన్ అయితే సాగుతోంది.

## ఏపీకి ఉపరాష్ట్రపతి.. స్వాగతం పలికిన నారా లోకేశ్

విత్తనాన్ని ఉపరాష్ట్రపతి లాంఛనంగా ఆవిష్కరిస్తారు. అనంతరం పాప్‌కార్న్ సాగు చేస్తున్న మొక్కజొన్న రైతులను సత్కరించనున్నారు. వ్యవసాయ రంగంలో ఇది ఒక ముఖ్యమైన ఆవిష్కరణగా భావిస్తున్నారు. ఈ పర్యటనపై మంత్రి నారా లోకేశ్ స్పందించారు. ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు ఏలూరుకు స్వాగతం పలకడం ఆనందంగా ఉందని తెలిపారు. “రైతుల కోసం ఆవిష్కరణలు, వారికి మరింత విలువను సృష్టించే దిశగా ఇది ఒక ముఖ్యమైన ముందడుగు” అని ఆయన తన ప్రకటనలో పేర్కొన్నారు. ఉపరాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో అధికారులు యుద్ధప్రాతిపదికన ఏర్పాట్లు పూర్తి చేశారు. రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి స్వయంగా కార్యక్రమ ప్రాంగణాన్ని పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. భద్రతా పరంగా ఎలాంటి లోటుపాట్లు లేకుండా పటిష్టమైన చర్యలు చేపట్టారు. ఉపరాష్ట్రపతి భద్రతా సిబ్బంది, ఏలూరు జిల్లా కలెక్టర్ కె. వెట్రి సెల్వి, ఏలూరు రేంజ్ ఐజీపీ జీవీజీ అశోక్ కుమార్, ఏలూరు, కృష్ణా జిల్లాల ఎస్పీలతో కూడిన ఉన్నత స్థాయి బృందం అడ్వాన్స్‌డ్ సెక్యూరిటీ లైజన్ సమావేశం నిర్వహించి భద్రతను సమీక్షించింది. ఉపరాష్ట్రపతి ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో గన్నవరం విమానాశ్రయానికి చేరుకుని, అక్కడి నుంచి రోడ్డు మార్గంలో ముసునూరుకు ప్రయాణమయ్యారు.

## కాకినాడ బీచ్‌లో యువకుల గల్లంతు.. గాలింపు ముమ్మరం చేయాలన్న పవన్ కల్యాణ్

మత్స్యకారుల సహాయాన్ని కూడా తీసుకోవాలని సూచించారు.

**అసలేం జరిగిందంటే..**

కాకినాడ గ్రామీణ మండలం సూర్యారావుపేట పరిధిలోని ఎన్టీఆర్ బీచ్ వద్ద ఆదివారం సాయంత్రం ఈ దుర్ఘటన జరిగింది. చీడిగ గ్రామానికి చెందిన కవల సోదరులు అనసూరి వీరబాబు, శ్రీగణేశ్ సాయిరామ్.. తమ స్నేహితులైన పడాల యువకిశోర్ (ఇంద్రపాలెం), కాదా ఆదిత్య వెంకట సందీప్ కుమార్‌తో కలిసి సముద్ర స్నానానికి వెళ్లారు. వీరంతా స్నానం చేస్తుండగా ఒక్కసారిగా వచ్చిన పెద్ద కెరటం వీరబాబు, యువకిశోర్‌ను సముద్రంలోకి లాక్కెళ్లింది. ప్రమాదాన్ని గమనించిన బీటెక్ విద్యార్థి శ్రీగణేశ్ సాయిరామ్, మరో ఇంటర్ విద్యార్థి సందీప్ కుమార్ సురక్షితంగా బయటపడ్డారు. వారిని స్థానికులు హుటాహుటిన కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, ప్రస్తుతం వారు చికిత్స పొందుతున్నారు. గల్లంతైన వారిలో ఒకరు కవల సోదరుడు కావడంతో వారి కుటుంబంలో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి. ప్రస్తుతం పోలీసులు, సహాయక బృందాలు సముద్రంలో గాలింపు చర్యలు కొనసాగిస్తున్నాయి. బాధితుల కుటుంబాలకు అందుబాటులో ఉండి, వారికి ధైర్యం చెప్పాలని, సహాయక చర్యల వివరాలను ఎప్పటికప్పుడు అందించాలని స్థానిక శాసనసభ్యులు పంతం నానాజీకి ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దిశానిర్దేశం చేశారు.

# తెలంగాణపై ఏంటీ వివక్ష?

చేశారంటూ మండిపడ్డారు.

**భాజపా నేతలు నా పర్యటనపై తప్పుదోవ పట్టించారు!**

లండన్ పర్యటన ముగించుకొని హైదరాబాద్ చేరుకున్న సీఎం రేవంత్ రెడ్డి మంత్రులతో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం, భాజపా నేతల తీరును ప్రశ్నించారు. “రాష్ట్రాలకు కేంద్రం సహకరించకపోవడం మన సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధం. విద్యలో సహకారం, పెట్టుబడులను ఆకర్షించేందుకు అమెరికా పర్యటన తలపెట్టాను. బ్రిటన్‌కు అనుమతించి.. అమెరికా పర్యటనను కేంద్రం నిరాకరించింది. పెట్టుబడులు సాధన కోసం గతంలోనూ విదేశాలకు వెళ్లాం. కానీ ఈసారి లండన్‌కు అనుమతించి అమెరికా వెళ్లకుండా చేశారు. కేంద్రం వైఖరిని కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, పార్టీ శ్రేణులతో పాటు విద్య, క్రీడల విధానాలు, పెట్టుబడుల విధానాన్ని ప్రోత్సహించడం ద్వారా యువతకు మేలు జరుగుతుందని నమ్మే వారంతా తప్పుబట్టారు. విదేశాంగ శాఖ నా పర్యటనను తిరస్కరించడంతో పాటు భాజపా నేతలు కొందరు నా పర్యటన వివరాలపై తప్పుదారి పట్టించేలా, వ్యక్తిగత ఆరోపణలు చేశారు. నా అధికారిక పర్యటనపై కేంద్రానికి అవాస్తవాలు చెప్పి తప్పుదోవ పట్టించారు.

**‘రాజకీయ కారణం’ అంటే ఏమిటి?**

నా విదేశీ పర్యటనలో ఎలాంటి గోప్యత లేదు. ఈ పర్యటనకు దరఖాస్తు చేసినప్పుడు అన్ని విషయాలూ స్పష్టంగా పేర్కొన్నాం. విద్య, క్రీడలు, రాష్ట్రంలో పెట్టుబడులకు అమెరికాలో ప్రఖ్యాత వర్సిటీలు, పెట్టుబడిదారులను కలుస్తామని చెప్పాం. యూకే, యూఎస్ పర్యటనకు ఒకే తరహా వివరాలు ఇచ్చాం. నా పర్యటన మొత్తం షెడ్యూల్‌ను విదేశాంగ శాఖ ముందు ఉంచాం. కానీ, రాజకీయ కారణాల వల్ల అమెరికా పర్యటనకు అనుమతి నిరాకరిస్తున్నట్లు విదేశాంగ శాఖ బదులిచ్చింది. రాజకీయ కారణంతో అనుమతి ఇవ్వడంలేదని విదేశాంగ శాఖ బదులిచ్చింది. రాజకీయ కారణం అంటే ఏమిటీ? బ్రిటన్ పర్యటనకు ఓకే చెప్పి.. అమెరికా పర్యటనను మాత్రం ఎందుకు అడ్డుకున్నారు. నేను తెలంగాణ సీఎంను.. కాంగ్రెస్ సీఎంను కావడమే కారణమా? ఒక సీఎం విదేశాలకు వెళ్తే విదేశీ రాయబారులు వెంటే ఉంటారు. ప్రతి కార్యక్రమాన్నీ వారు పర్యవేక్షిస్తారు.

**నన్ను అడ్డుకున్నా.. లక్ష్యాన్ని అడ్డుకోలేరు**

కేంద్రం నన్ను అడ్డుకున్నా. నా లక్ష్యాన్ని అడ్డుకోలేదు. డిసెంబర్‌లో ఫ్యూచర్ సిటీలో పెట్టుబడుల సదస్సు నిర్వహిస్తాం. హైదరాబాద్‌లో పెట్టుబడులకు గల అవకాశాలను వివరిస్తాం. తెలంగాణ అభివృద్ధిని అడ్డుకోవాలని గుజరాత్ నాయకత్వం కుట్ర చేస్తోంది. మన రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా అడ్డుకోవడమే వారి లక్ష్యం. తెలంగాణపై గుజరాత్ ఆధిపత్యాన్ని అందరూ ఖండించాలి. ప్రధాని మోదీ గుజరాత్‌కు బ్రాండ్ అంబాసిడర్ మాదిరిగా వ్యవహరిస్తున్నారు. భారత్‌కు వచ్చే పెట్టుబడులన్నీ గుజరాత్‌కు రావాలని మోదీ చూస్తున్నారు. తెలంగాణ సీఎం పర్యటనను అడ్డుకోవడం గురించి పార్లమెంటులో లేవనెత్తుతాం. దీన్ని వదిలిపెట్టేది లేదు. మమ్దానీ న్యూయార్క్ ప్రజలు ఎన్నుకున్న మేయర్. ఆయనేమీ అసాంఘిక శక్తికాదు కదా.

**మోదీ పాక్ వెళ్లొచ్చు.. మేం అమెరికా వెళ్లకూడదా?**

నరేంద్ర మోదీ ప్రధానిగా పాక్ వెళ్లి ఆయన మిత్రుడితో కలిసి బిర్యానీ తిని రాలేదా? మేం మాత్రం పెట్టుబడుల కోసం అమెరికా వెళ్లకూడదా? మోదీ ప్రధాని అయ్యాక ప్రజాస్వామ్యం సన్నగిల్లింది. నిరంకుశత్వం పెరిగింది. మోదీ వైఖరి ప్రజాస్వామ్య స్ఫూర్తికి విఘాతం.. ఆయన వైఖరితో కేంద్ర, రాష్ట్ర సంబంధాలు దెబ్బతింటున్నాయి. బీఆర్ఎస్ నేతలు హరీశ్, కేటీఆర్, కవిత పిల్లలు విదేశాల్లో చదువుకుంటున్నారు. వారికి అమెరికా పర్యటనలకు అనుమతులు వస్తున్నాయి. సీఎంగా నా పర్యటనకు మాత్రం అనుమతి ఇవ్వడంలేదు. నేనూ హార్వర్డ్ యూనివర్సిటీలో చదివాను. ఒప్పందాల విషయంలో అమెరికా నుంచి నాకు ఆహ్వానం ఉంది.

**తెలంగాణపై గుజరాత్ ఆధిపత్యాన్ని ఖండించాలి**

తెలంగాణ సీఎంకు అనుమతి నిరాకరించడం అంటే ఒక వ్యక్తిగా రేవంత్ రెడ్డికి ఎదురైన నిరాకరణ కాదు.. 4 కోట్ల మంది తెలంగాణ ప్రజలకు జరిగిన అవమానం.. తిరస్కరణ. ఈ తిరస్కరణకు కారణం గుజరాత్ ఆధిపత్యం. రాజకీయ కారణాలు చూపించి అనుమతి నిరాకరించడాన్ని తెలంగాణ సమాజం ముక్త కంఠంతో ఖండించాల్సిన అవసరముంది. తెలంగాణ సీఎంను అమెరికా వెళ్లకుండా అడ్డుకోవడమంటే తెలంగాణ అభివృద్ధిని అడ్డుకోవడమే. రాష్ట్రం పట్ల కేంద్రం స్పష్టమైన వివక్షను చూపిస్తోంది. ఇది ఏమాత్రం సహించరానిది. తెలంగాణపై గుజరాత్ ఆధిపత్యాన్ని అందరూ ఖండించాలి” అని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. ఈ ప్రెస్‌మీట్‌లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# రైతులే పారిశ్రామికవేత్తలు కావాలి.. గౌర్మే పాప్‌కార్న్ ఒక విప్లవం

గౌర్మే సంస్థ కార్యక్రమంలో పాల్గొన్న చంద్రబాబు, కొత్తరకం పాప్ కార్న్ సీడ్ ను ఆవిష్కరించారు. సంస్థ విజయగాథను స్ఫూర్తిగా తీసుకుని రాష్ట్రంలో ఫుడ్ ప్రాసెసింగ్ రంగాన్ని ఉన్నత స్థాయికి తీసుకెళతామని ఆయన ఉద్ఘాటించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, “ఒకప్పుడు మన దేశంలో అమ్ముడైన ప్రతి పాప్‌కార్న్ గింజపై మనం ఖర్చు చేసిన డబ్బులో 70 శాతానికి పైగా బ్రెజిల్, అర్జెంటీనా వంటి దేశాలకు వెళ్లేది. కానీ, గౌర్మే సంస్థ కృషితో ఇప్పుడు ఆ 70 శాతం ఆదాయం మన దేశ రైతులకే దక్కుతోంది. కేవలం 11 ఏళ్లలో ఈ సంస్థ దేశానికి 125 మిలియన్ అమెరికన్ డాలర్ల (దాదాపు రూ.1000 కోట్లకు పైగా) విదేశీ మారక ద్రవ్యాన్ని ఆదా చేసింది. ఇది మనందరికీ గర్వకారణం” అని ప్రశంసించారు. 2014లో ప్రారంభమైన ఈ సంస్థ, నేడు ఆసియాలోనే అతిపెద్ద పాప్‌కార్న్ ప్రాసెసింగ్ కేంద్రంగా ఎదగడం, 8 రాష్ట్రాల్లో 17,500 మంది రైతులతో 40,000 ఎకరాల్లో సాగు చేస్తూ దేశంలోని 3,400 సినిమా థియేటర్లకు పాప్‌కార్న్‌ను సరఫరా చేయడం అసాధారణ విజయమని కొనియాడారు. సంస్థ ఎండీ పట్టాభిరామారావు గారి కుటుంబానికి వ్యాపార దక్షత, రైతులను ఆదుకునే వారసత్వం ఉన్నాయని గుర్తుచేశారు. వ్యవసాయ రంగంలో విలువ జోడింపు ప్రాధాన్యతను వివరిస్తూ, “ఆంధ్రప్రదేశ్‌లో ఆక్వా, అరటి, మామిడి, మిరప, పసుపు, పామాయిల్ వంటి ఎన్నో వాణిజ్య పంటలు పండుతున్నాయి. అయితే, వాటిని ప్రాసెస్ చేసి, బ్రాండ్ సృష్టించి అంతర్జాతీయ మార్కెట్‌కు తీసుకెళ్లినప్పుడే రైతు రాజుగా ఎదుగుతాడు. గౌర్మే సంస్థ పొలం నుంచి వినియోగదారుడి వరకు ట్రేసబిలిటీతో ఒక పక్కా వ్యవస్థను ఏర్పాటు చేసింది. ఇదే మోడల్‌ను రాష్ట్రంలోని ఇతర పంటలకు కూడా వర్తింపజేయాలి” అని చంద్రబాబు పిలుపునిచ్చారు. ప్రస్తుతం రాష్ట్రం నుంచి ఎగుమతి అవుతున్న ఆక్వా ఉత్పత్తుల్లో కేవలం 10 శాతం మాత్రమే ప్రాసెస్ అవుతోందని, దీనిని 60–70 శాతానికి పెంచగలిగితే ఉపాధి అవకాశాలు, విదేశీ మారక ద్రవ్యం భారీగా పెరుగుతాయని విశ్లేషించారు. రాష్ట్రంలో నీటి భద్రతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ముఖ్యమంత్రి తెలిపారు. “ఈ ఏడాది ఎల్‌నినో ప్రభావంతో 52 శాతం వర్షపాతం లోటు ఏర్పడింది. అయినప్పటికీ, గతంలో నిర్మించిన పట్టిసీమ ద్వారా గోదావరి నీటిని కృష్ణా డెల్టాకు తరలించి రైతులను కొంతవరకు ఆదుకోగలిగాం. నూజివీడు ప్రాంత భవిష్యత్తును మార్చే చింతలపూడి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును న్యాయపరమైన అడ్డంకులు తొలగించి త్వరలోనే పూర్తి చేస్తాం. దశాబ్దాల కల అయిన వెలిగొండ ప్రాజెక్టు మొదటి దశను ఈ ఆగస్టు 31న జాతికి అంకితం చేస్తున్నాం. పోలవరం ఎడమ కాలువ ద్వారా ఉత్తరాంధ్ర సుజల స్రవంతికి నీటిని అందిస్తున్నాం” అని చంద్రబాబు వివరించారు. దేశంలోని నదుల అనుసంధానం ఆవశ్యకతను నొక్కిచెబుతూ, ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ ఈ ఆశయానికి మద్దతునివ్వడం అభినందనీయమన్నారు. “గోదావరి, కృష్ణా, తుంగభద్ర, పెన్నా, కావేరి నదులను అనుసంధానిస్తే నాలుగు దక్షిణాది రాష్ట్రాల నీటి సమస్యలు శాశ్వతంగా పరిష్కారమవుతాయి. ఇదే స్ఫూర్తితో గంగ–బ్రహ్మపుత్ర నదుల నీటిని కూడా సద్వినియోగం చేసుకోగలిగితే దేశ భవిష్యత్తు అప్రతిహతంగా ముందుకు సాగుతుంది” అని చంద్రబాబు ఆశాభావం వ్యక్తం చేశారు. యువత ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా, పది మందికి ఉద్యోగాలు ఇచ్చే పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని ఆయన పిలుపునిచ్చారు. టెక్నాలజీని వ్యవసాయంతో అనుసంధానించి ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలోకి వస్తే ఆకాశమే హద్దుగా రాణించవచ్చని సూచించారు. గౌర్మే సంస్థ చూపిన ‘అవుట్ ఆఫ్ బాక్స్’ ఆలోచనా విధానం రాష్ట్రంలోని యువతకు స్ఫూర్తిదాయకమని, ఇలాంటి వినూత్న స్టార్టప్‌లకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ అబ్దుల్ నజీర్, మంత్రులు నారా లోకేశ్, అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, పార్థసారథి తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు నిజమైన జాతీయవాది.. అభివృద్ధిని ఆటంకపరచరు: ఉపరాష్ట్రపతి ప్రశంసలు

చంద్రబాబుకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం తనకు వ్యక్తిగతంగా ఎంతో ప్రత్యేకమైందని, ఎందుకంటే ఇది భారతీయ రైతుల పురోగతికి సంబంధించినదని ఉపరాష్ట్రపతి అన్నారు. తన ప్రసంగంలో ఒక ఆసక్తికరమైన అనుభవాన్ని పంచుకున్నారు. “రెండు నెలల క్రితం ‘దినమలర్’ అనే తమిళ పత్రికలో మొక్కజొన్న పరిశ్రమలో పారిశ్రామికవేత్త పట్టాభి రామారావు సాధించిన అసాధారణ విజయాల గురించి చదివాను. ఒకే ఒక్క వ్యవసాయ ఉత్పత్తిని ప్రపంచ స్థాయికి తీసుకెళ్లిన ఆయన స్ఫూర్తిదాయక ప్రస్థానం నన్ను ఎంతగానో ఆకట్టుకుంది. వెంటనే ఆయనకు అభినందనలు తెలుపుతూ ఒక లేఖ రాశాను” అని వివరించారు. ఆ తర్వాత పట్టాభి రామారావు తనను కలిసి పాప్‌కార్న్‌ను బహుకరించారని గుర్తుచేసుకున్నారు. ఈ ఘటన తర్వాత జరిగిన ఒక యాదృచ్ఛిక సంఘటనను ఉపరాష్ట్రపతి సభతో పంచుకున్నారు. కొద్దిరోజులకే ఉపరాష్ట్రపతి భవన్‌లో కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌తో సమావేశం జరిగిందని, ఆ సమావేశంలో పట్టాభి ఇచ్చిన పాప్‌కార్న్‌ను అందరికీ అందించానని తెలిపారు. ఒక భారతీయ రైతు వ్యవస్థాపక శక్తిని, ఆయన పండించిన ఉత్పత్తి సత్తాను చాటిచెప్పడానికే ఈ ఉదాహరణను చెబుతున్నానని రాధాకృష్ణన్ అన్నారు. రైతులే ఈ దేశానికి వెన్నెముక అని ఆయన పునరుద్ఘాటించారు. జీడీపీ, అభివృద్ధి గురించి మనం మాట్లాడక ముందే తరతరాలుగా ఈ నాగరికతకు అన్నం పెట్టింది రైతేనని అన్నారు. “మన పండుగలు, పంచాంగాలు, కాలగమన భావన సైతం విత్తనం వేయడం నుంచి పంట కోయడం వరకు సాగిన వ్యవసాయ చక్రం ఆధారంగానే రూపుదిద్దుకున్నాయి. జనవరి 14న దేశమంతటా ఆంధ్రప్రదేశ్‌లో మకర సంక్రాంతి, పంజాబ్‌లో లోహ్రీ, తమిళనాడులో పొంగల్, అసోంలో బిహు అంటూ పంటల పండుగను జరుపుకుంటాం. ఇంతటి వైవిధ్యభరితమైన మన దేశాన్ని వ్యవసాయం ఏకం చేస్తోంది” అని ఆయన వివరించారు. ప్రస్తుత ధరల ప్రకారం దేశ స్థూల విలువ జోడింపులో వ్యవసాయం, అనుబంధ రంగాల వాటా దాదాపు ఐదో వంతు ఉందని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ గవర్నర్ సయ్యద్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి చంద్రబాబు, వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, ఐటీ, విద్య శాఖ మంత్రి నారా లోకేశ్, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, కోర్టెవా పాప్‌కార్నికా ఎండీ ఎస్పీబీ పట్టాభి రామారావు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపరాష్ట్రపతి, ముఖ్యమంత్రి కలిసి కొత్త వంగడాన్ని ఆవిష్కరించి, పలువురు రైతులను సత్కరించారు.

# మొదటి పేజీ తరువాయి

## వారానికి ఐదురోజుల కోసం సమ్మె.. వరుసగా 4రోజులు బ్యాంకులకు సెలవులు

కలగనుంది. సెప్టెంబర్ 11న శుక్రవారం. తర్వాత రెండో శనివారం, ఆదివారం ప్రభుత్వ సెలవులు. ఇక సోమవారం (14న) వినాయక చవితి కావడంతో తెలుగు రాష్ట్రాలతో పాటు దేశవ్యాప్తంగా పలు చోట్ల బ్యాంకు కార్యకలాపాలు నడవవు. అలా నాలుగురోజుల పాటు బ్యాంక్ సేవలు అందక ప్రజలు కొంత ఇబ్బంది పడాల్సి వస్తుంది. 11వ తేదీతోపాటు సెప్టెంబర్ 28 నుంచి మూడురోజుల పాటు మరోసారి సమ్మె చేస్తామని యూనియన్ హెచ్చరించింది. సెప్టెంబర్ 30తో ఆర్థిక సంవత్సరం సగం పూర్తవుతుంది. అప్పుడు అన్ని సంస్థలు తమ ఖాతా పుస్తకాలను సరిచూసుకుంటాయి. వారానికి ఐదు రోజుల డిమాండ్‌తో పాటు పనితీరు ఆధారిత ప్రోత్సాహకాల పథకం, పింఛను విషయంలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని బ్యాంక్ సిబ్బంది కోరుతున్నారు. తమ డిమాండ్లను పట్టించుకోకపోతే.. అక్టోబర్ 26 నుంచి నిరవధిక సమ్మెకు దిగుతామని ప్రకటించారు. ఆదివారం జరిగిన సమావేశంలో బ్యాంక్ యూనియన్ల సభ్యులు ఈ నిర్ణయాలు తీసుకున్నారు.

## మండుతున్న ఉల్లిధరలు.. ‘కందా ఎక్స్‌ప్రెస్’లు నడపాలని కేంద్రం నిర్ణయం

తెచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం రంగంలోకి దిగింది. ఇందులో భాగంగా, బఫర్ నిల్వలను అధిక ధరలున్న ప్రధాన నగరాలకు వేగంగా తరలించేందుకు ‘కందా ఎక్స్‌ప్రెస్’ పేరుతో ప్రత్యేక రైళ్లను నడపాలని నిర్ణయించింది. ఈ రైళ్లు సోమవారం (ఆగస్టు 24) నుంచి తమ సేవలను ప్రారంభించనున్నాయి. శనివారం నాటికి దేశంలో ఉల్లి సగటు రిటైల్ ధర కిలోకు రూ. 42కి చేరింది. గతేడాదితో పోలిస్తే ఇది దాదాపు 45 శాతం, గత నెలతో పోలిస్తే 19 శాతం అధికం. ముఖ్యంగా ఢిల్లీలో కిలో ఉల్లి ధర రూ. 65కి చేరగా (గతేడాది ఇదే సమయానికి రూ. 35), చెన్నైలో రూ. 58కి (గతేడాది రూ. 33) విక్రయిస్తున్నారు. కేరళ, అసోం రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల్లో కూడా ధరలు గణనీయంగా పెరిగాయి. దేశంలోనే అతిపెద్ద ఉల్లి ఉత్పత్తిదారు అయిన మహారాష్ట్రలో ఈసారి ఖరీఫ్ పంట దిగుబడి 5 నుంచి 7 శాతం వరకు తగ్గడమే ఈ ధరల పెరుగుదలకు ప్రధాన కారణంగా మార్కెట్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. పంట సాగు విస్తీర్ణం తగ్గడం, రుతుపవనాలు ఆలస్యం కావడం వంటివి దిగుబడిపై తీవ్ర ప్రభావం చూపాయి. పాత నిల్వలు అడుగంటి, కొత్త పంట మార్కెట్లోకి రావడానికి మధ్య ఏర్పడిన ఈ అంతరం కూడా ధరల పెరుగుదలకు దోహదపడింది. ఈ నేపథ్యంలో, మహారాష్ట్రలోని నాసిక్ ప్రాంతం నుంచి ఢిల్లీ, చెన్నై, కొచ్చి, గువహటి వంటి నగరాలకు ప్రత్యేక రైళ్ల ద్వారా ఉల్లిని తరలించనున్నారు. వినియోగదారుల వ్యవహారాల శాఖ కార్యదర్శి నిధి ఖరే ఈ ప్రణాళికను ధృవీకరించారు. అధిక ధరలున్న మార్కెట్లలో సరఫరా పెంచి, ధరలు మరింత పెరగకుండా నిరోధించడమే తమ లక్ష్యమని ఆమె స్పష్టం చేశారు. ఈ ఆర్థిక సంవత్సరంలో నాఫెడ్ (చీూఖీజుణ), ఎన్‌సీసీఎఫ్ (చీజజఖీ) సంస్థలు సుమారు 1.2 లక్షల టన్నుల ఉల్లిని సేకరించాయని, ప్రభుత్వంతో పాటు రైతుల వద్ద కూడా తగినన్ని నిల్వలు అందుబాటులో ఉన్నాయని అధికారులు తెలిపారు. ‘ధరల స్థిరీకరణ నిధి’ (ూతీఱషవ ూ్‌aబఱశ్రీఱఓa్‌ఱశీఅ ఖీబఅ్‌) కింద ప్రభుత్వం ఇలాంటి చర్యలు చేపట్టడం కొత్తేమీ కాదు. గతంలో 2024 అక్టోబర్‌లోనూ ఉల్లి ధరల నియంత్రణకు ఇలాంటి ప్రత్యేక రైళ్లనే వినియోగించారు. కాగా, ఉల్లితో పాటు చక్కెర ధరలు కూడా పెరిగినప్పటికీ (లూజ్ చక్కెర కిలో రూ. 62.5), దేశంలో తగినన్ని నిల్వలు ఉన్నాయని ఆహార మంత్రిత్వ శాఖ పేర్కొంది.

## అయోధ్యలో చేపల కూర చిచ్చు.. బీజేపీ, కాంగ్రెస్ మాటల యుద్ధం

కార్యక్రమాన్ని నిర్వహించారు. అయితే, ఈ విందులో చేపల కూర వండించడంపై ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తీవ్రంగా స్పందించారు. పవిత్రమైన శ్రావణ మాసంలో, అది కూడా రామజన్మభూమి అయిన అయోధ్యలో చేపలను వడ్డించడం ద్వారా కాంగ్రెస్ పార్టీ హిందువుల మనోభావాలను దెబ్బతీసిందని ఆయన ఆరోపించారు. ఒకవైపు హనుమాన్ గఢీలో పూజలు నిర్వహిస్తూనే, మరోవైపు చేపల విందును ఆస్వాదించడం కాంగ్రెస్ ద్వంద్వ వైఖరికి నిదర్శనమని ధ్వజమెత్తారు. బీజేపీకి చెందిన ఇతర నేతలు సైతం కాంగ్రెస్‌కు మతంపై కనీస గౌరవం లేదని విమర్శించారు. బీజేపీ ఆరోపణలను కాంగ్రెస్ పార్టీ నిర్ద్వంద్వంగా తోసిపుచ్చింది. ప్రశ్నాపత్రాల లీకేజీలు, రామాలయ విరాళాల్లో జరిగిన అక్రమాలు వంటి కీలక అంశాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే బీజేపీ ఈ వివాదాన్ని సృష్టిస్తోందని కాంగ్రెస్ ఎంపీ పవన్ ఖేరా మండిపడ్డారు. ఉత్తరప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు అజయ్ రాయ్ మాట్లాడుతూ, తాను పూర్తి శాఖాహారినని స్పష్టం చేశారు. తాను చేపలు తిన్నట్లు ఒక్క ఫొటో చూపించినా తన పదవికి రాజీనామా చేస్తానని, నిరూపించలేకపోతే ఆరోపణలు చేసిన వారే రాజీనామా చేయాలని ఆయన సవాల్ విసిరారు. కాషాయ వస్త్రాలు ధరించి ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ అసత్యాలు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విందును ఏర్పాటు చేసిన స్థానిక కాంగ్రెస్ నేత రామ్ నిహాల్ నిషాద్ దీనిపై వివరణ ఇచ్చారు. చేపలు పట్టడం, తినడం తమ నిషాద్ సామాజిక వర్గ సంప్రదాయమని, రాజ్యాంగం ప్రకారం ఎవరు ఏమి తినాలో నిర్ణయించే హక్కు ఎవరికీ లేదని ఆయన పేర్కొన్నారు. విందు ప్రాంగణంలో చేపలను వండుతున్న దృశ్యాలు వెలుగులోకి రావడంతో కొందరు స్థానికులు నిరసన తెలిపారు. అయితే, వర్షం కారణంగా అజయ్ రాయ్‌తో సహా పలువురు నేతలు కార్యక్రమం మధ్యలోనే వెనుదిరిగినట్లు సమాచారం.

# పర్యావరణ పరిరక్షణలో ఏపీని అగ్రస్థానంలో నిలపాలి

### ఎన్జీసీ రాష్ట్ర డైరెక్టర్ పి. స్రవంతి






**విశాఖపట్నం, సిటిజన్ టైమ్స్, ఆగస్టు 24**

పర్యావరణ విద్య ద్వారానే ప్రకృతి హిత జీవన విధానం సాధ్యమవుతుందని నేషనల్ గ్రీన్ కార్ప్స్ (ఎన్జీసీ) ఏపీ స్టేట్ డైరెక్టర్ పి. స్రవంతి స్పష్టం చేశారు. రాజమండ్రి లారెల్ గ్లోబల్ హైస్కూల్‌లో నిర్వహించిన రాష్ట్ర సదస్సులో ఆమె మాట్లాడుతూ, విద్యాసంస్థల్లో విరివిగా మొక్కలు నాటాలని, నిర్వహించే ప్రతి పర్యావరణ కార్యక్రమాన్ని జీపీఎస్ ఫొటోలు, వీడియోలతో సహా 'ప్రకృతి' వెబ్‌సైట్‌లో తప్పనిసరిగా అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు. దేశవ్యాప్తంగా ఎన్జీసీ కార్యక్రమాల్లో రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలిపేందుకు సమన్వయకర్తలు, ఉపాధ్యాయులు సైనికుల్లా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సదస్సులో ఎన్జీసీ రాష్ట్ర సమన్వయకర్త పి. నీలకంఠయ్య విద్యార్థుల భాగస్వామ్యంపై దిశానిర్దేశం చేయగా, విజయనగరం జిల్లా సమన్వయకర్త బి. వేణుగోపాల్ రావు కార్యక్రమాల నిర్వహణ, నివేదికల సమర్పణపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. గ్రీన్ క్లైమేట్ సంస్థ ప్రతినిధి జేవీ రత్నం విత్తనాల రాఖీల తయారీ, వృక్షాబంధన్‌పై శిక్షణ ఇచ్చారు. వ్యర్థాల నుంచి ఆదాయం పొందే విధానంపై కృష్ణా జిల్లా సమన్వయకర్త కృష్ణవేణి నిర్వహించిన పేపర్, క్లాత్ బ్యాగుల ప్రదర్శన, మండపేట ఆర్ట్ ఇన్‌స్టిట్యూట్ విద్యార్థుల చిత్రలేఖనాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రతినిధి సుంకరి రవికుమార్, వివిధ జిల్లాల సమన్వయకర్తలు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రేపు 12, 13 వార్డుల్లో తాగునీటి సరఫరా బంద్

### పంపింగ్ లైన్ ఇంటర్ కనెక్షన్ పనులే కారణం

### ఈఈ సుధాకర్ వెల్లడి

**విశాఖపట్నం,సిటిజన్ టైమ్స్, ఆగస్టు 24**

ముడసరలోవ రిజర్వాయర్‌కు చెందిన 350 ఎం.ఎం. పంపింగ్ లైన్ ఇంటర్ కనెక్షన్ పనుల కారణంగా మంగళవారం జీవీఎంసీ పరిధిలోని 12, 13 వార్డుల్లో తాగునీటి సరఫరా నిలిచిపోనున్నట్లు మంచినీటి విభాగం ఈఈ సుధాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. దీనివల్ల 13వ వార్డులోని భగత్‌సింగ్ నగర్, 40 గజాల రోడ్డుతో పాటు 12వ వార్డు పరిధిలోని నెహ్రూ నగర్-1 ‌ఒ 2, దుర్గానగర్, ఎర్నీ దుర్గానగర్ ప్రాంతాల్లో నీటి సరఫరా ఉండదని పేర్కొన్నారు. ప్రజలకు అసౌకర్యం కలగకుండా అత్యవసర ప్రాంతాల్లో ట్యాంకర్ల ద్వారా నీటిని అందిస్తామని, ప్రజలు జీవీఎంసీకి సహకరించాలని ఆయన కోరారు.

# దివ్యాంగుడి వద్దకే వెళ్లి సమస్య విన్న కలెక్టర్

### పరిష్కారానికి భరోసా..

### ఇంటికే అధికారులను పంపుతామని హామీ



**విశాఖపట్నం, సిటిజన్ టైమ్స్ , ఆగస్టు 24:**

ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమంలో పాల్గొనేందుకు కలెక్టరేట్‌కు వచ్చిన జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ మానవతా దృక్పథాన్ని చాటుకున్నారు. కలెక్టర్ తన వాహనం దిగి కార్యాలయ మెట్లు ఎక్కుతుండగా, అదే సమయంలో రెడ్‌క్రాస్ వాలంటీర్ సహాయంతో లిఫ్ట్ వైపు వెళ్తున్న ఓ దివ్యాంగుడు ఆయన దృష్టిలో పడ్డారు. వెంటనే ఆగి స్వయంగా ఆ దివ్యాంగుడి వద్దకు వెళ్లిన కలెక్టర్, "ఏమైంది.. మీ సమస్య ఏమిటి?" అంటూ ఆప్యాయంగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. భీమిలి మండలం చిప్పాడ గ్రామానికి చెందిన జి. రాంబాబు అనే ఈ దివ్యాంగుడికి ప్రస్తుతం వికలాంగుల కోటాలో నెలకు రూ.6,000 పింఛను అందుతోంది. కూలీ పనులతో జీవనం సాగించే తమకు రాంబాబు పోషణకు ఈ మొత్తం సరిపోవడం లేదని, బెడ్ రిడెన్ కేటగిరీ కింద నెలకు రూ.15,000 పింఛను మంజూరు చేయాలని అతని తల్లిదండ్రులు కలెక్టర్‌కు విన్నవించారు. దీనిపై తక్షణమే స్పందించిన కలెక్టర్, సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. తీవ్ర ఇబ్బందులు పడుతూ రాంబాబును మళ్లీ కలెక్టరేట్‌కు తీసుకురావద్దని, పరిశీలనకు అధికారులే నేరుగా ఇంటికి వస్తారని వారికి భరోసా కల్పించారు. సమస్య చెప్పుకోవడానికి ప్రత్యేకంగా కలవాల్సిన అవసరం లేకుండా, కలెక్టరే తమ వద్దకు వచ్చి గోడు వినడం పట్ల రాంబాబు తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

# కూటమి గెలిచి రెండేళ్లు దాటినా సామాన్య కార్యకర్తకు దక్కని న్యాయం..

### కష్టకాలంలో జెండాలు మోసిన లక్షలాది మంది కేడర్‌ను విస్మరించి కొద్దిమందికే అధికార ఫలాలు, నామినేటెడ్ పదవులు

### భూకబ్జాలు, ఇసుక, మట్టి, మద్యం మాఫియాలు, కమీషన్ల దందాల్లో మునిగిపోయిన పలువురు ప్రజాప్రతినిధులు

### క్షేత్రస్థాయి వాస్తవాలను చంద్రబాబు, లోకేష్ గుర్తించకపోతే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీకి తప్పని ముప్పు

**విశాఖపట్నం, సిటిజన్ టైమ్స్ ప్రత్యేక ప్రతినిధి :**

పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు దాటినప్పటికీ, కష్టపడి పనిచేసిన లక్షలాది మంది సాధారణ కార్యకర్తలకు సరైన న్యాయం, గుర్తింపు దక్కడం లేదని పార్టీ శ్రేణుల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. క్షేత్రస్థాయిలో పార్టీ కోసం రక్తం ధారబోసిన వారికి కాకుండా, కేవలం కొద్దిమందికే పదవులు కట్టబెట్టడంపై సర్వత్రా నిరసన వ్యక్తమవుతోంది.

**పోరాడిన కార్యకర్త రోడ్డున.. గెలిచిన నేతలకు అక్రమ దందాలే లోకం**

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లకు పైగా సమయం గడుస్తున్నా, పార్టీని నమ్ముకున్న క్షేత్రస్థాయి కార్యకర్తల బతుకుల్లో ఎలాంటి మార్పు రాలేదు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అక్రమ కేసులు, వేధింపులను తట్టుకుని పార్టీ పతాకాన్ని భుజాన మోసిన సామాన్య కార్యకర్తల త్యాగాల పునాదులపైనే ప్రభుత్వం ఏర్పడింది. అయితే అధికారం దక్కగానే క్షేత్రస్థాయి శ్రేణులను విస్మరించిన కొందరు ప్రజాప్రతినిధులు, వారి అనుచరులు ప్రజా సమస్యలను గాలికొదిలేసి అక్రమ సంపాదనకే ప్రాధాన్యమిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గ్రామస్థాయి నుంచి నియోజకవర్గాల వరకు ఇసుక రీచ్‌లు, మట్టి మాఫియా, లిక్కర్ సిండికేట్లు, భూకబ్జాలు, కమీషన్ల దందాల్లోనే ఎక్కువమంది ఎమ్మెల్యేలు, ముఖ్య నేతలు తలమునకలవుతున్నారనే ఆగ్రహం సర్వత్రా వ్యక్తమవుతోంది.

**అధిష్టానానికి చేరని క్షేత్రస్థాయి వాస్తవాలు**

క్షేత్రస్థాయిలో పార్టీ పరిస్థితి ఎలా ఉందనే వాస్తవాలు పార్టీ అధినేత



నారా చంద్రబాబు నాయుడు, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ దృష్టికి చేరకుండా మధ్యవర్తులు, కొందరు నేతలు తెరవేస్తున్నారన్న ఆవేదన కార్యకర్తల్లో బలంగా ఉంది. నాయకుల తీరుపై ప్రజల్లో వస్తున్న వ్యతిరేకతను, కార్యకర్తల అసంతృప్తిని కప్పిపుచ్చి అంతా బాగుందనే రీతిలో నివేదికలు సమర్పిస్తున్నారని కేడర్ మండిపడుతోంది. కష్టకాలంలో తమతో నడిచిన అసలైన కార్యకర్తలను వదిలేసి, ఇతర పార్టీల నుంచి వచ్చిన వలస నాయకులకు, పైరవీకారులకు మాత్రమే నేతలు అగ్రతాంబూలం ఇస్తున్నారనే వాస్తవాన్ని అగ్రనాయకత్వం నేరుగా పరిశీలించాల్సిన అవసరం ఏర్పడింది.

**కొద్దిమందికే పదవులు.. లక్షల మంది కార్యకర్తల పరిస్థితి శూన్యం**

నామినేటెడ్ పదవులు, కీలక బాధ్యతల పంపకంలో కొద్దిమంది నాయకులు, వారి సన్నిహితులకే ప్రాధాన్యత దక్కింది. గ్రామీణ ప్రాంతాల్లో రక్తం ధారపోసి పనిచేసిన లక్షలాది మంది సామాన్య కార్యకర్తలకు ఎలాంటి ఉపాధి భరోసా దక్కలేదు. చదువుకున్న కార్యకర్తల పిల్లలకు గ్రామాల్లో ఔట్‌సోర్సింగ్ లేదా తాత్కాలిక ఉద్యోగావకాశాలు కల్పిస్తామన్న మాటలు నీటిమూటలుగానే మిగిలిపోయాయి. నామమాత్రపు గ్రామ కమిటీ పదవులతో సరిపెట్టడం వల్ల తమ కుటుంబాల ఆకలి తీరదని, ఆర్థికంగా నిలదొక్కుకునే దారి లేక గ్రామంలో ప్రత్యర్థి పార్టీల ఎద్దేవా మాటలకు సమాధానం చెప్పుకోలేక తలదించుకోవాల్సి వస్తోందని కేడర్ ఆవేదన వ్యక్తం చేస్తోంది.

**స్థానిక సంస్థల సమరానికి ముందే మేల్కొనకపోతే ముప్పే!**

త్వరలో రాబోతున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయం సాధించాలంటే క్షేత్రస్థాయిలో ఉన్న ప్రతి సామాన్య కార్యకర్తకు న్యాయం జరగడం తప్పనిసరి. ఏ ఎన్నికల్లోనైనా పల్లెల్లో ఓటర్లను పోలింగ్ బూతులకు తరలించి, పార్టీ విజయానికి వెన్నుదన్నుగా నిలిచేది ఈ సాధారణ కార్యకర్తలే. నాయకుల అవినీతి, అక్రమ దందాలను కట్టడి చేసి, నిజాయితీగా పనిచేసిన కార్యకర్తలకు ప్రభుత్వ పథకాలు, ఉపాధి అవకాశాలు, సముచిత గౌరవం దక్కేలా పార్టీ అధిష్టానం తక్షణ చర్యలు చేపట్టాలి. లేనిపక్షంలో కార్యకర్తల్లో పేరుకుపోయిన అసంతృప్తి రాబోయే స్థానిక పోరులో పార్టీ మనుగడపై తీవ్ర ప్రభావం చూపే ప్రమాదం ఉందని రాజకీయ విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు.

# ఆనందపురం గ్రామంలో జాబ్ మేళా ప్రచారం

### విశాఖపట్నం గీత కులాల ఐక్యవేదిక వారి మెగా జాబ్ మేళా ప్రచారం




**ఆనందపురం, సిటిజన్ టైమ్స్, ఆగస్టు 24:**

ఆనందపురం గ్రామంలో కుప్ప రాజశేఖర్ రామలక్ష్మి అధ్యక్షతన విశాఖపట్నం జిల్లా గీత కులాల ఐక్యవేదిక వారు ఆధ్వర్యంలో మెగా జాబు మీద కార్యక్రమం ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా విశాఖ జిల్లా గీత కులాల ఐక్యవేదిక అధ్యక్షుడు సంపంగి శ్రీనివాసరావు, ఆర్గనైజింగ్ సెక్రెటరీ అప్పరి గిరిబాబు, ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ వచ్చే నెల విశాఖపట్నంలో గీత కులాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో భారీ మెగా జాబ్ మేళా నిర్వహించబడుతుందని విశాఖపట్నం సిటీ పరిధిలో మరియు రూరల్ ఆనందపురం,పద్మనాభం , భీమిలి మండలంలో ఉన్న గీత కులాలకు చెందిన యువతి యువకులకు ఈ యొక్క జాబ్ మేళాన్ని వినియోగించుకోవాలని పిలుపునివ్వడం జరిగింది గీత కులాలు అభివృద్ధి చెందాలంటే చక్కగా చదువుకొని మంచి ఉన్నతమైన ఉద్యోగాల్లో చేరాలని దాని ద్వారా మనం అభివృద్ధి చెందగలమని ఈ యొక్క కార్యక్రమంలో తెలియజేయడం జరిగింది. విశాఖపట్నం గీత కులాల ఐక్యవేదిక సంఘం ద్వారా అనేక గ్రామాల్లో ఉన్న యువతి యువకుల్లో ఉత్సాహం నింపి వాళ్ళు చదువులు పట్ల శ్రద్ధ తీసుకుంటామని విశాఖపట్నం జిల్లాలో గీత కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యల పైన వారు అభివృద్ధి కోసం ఎప్పుడు గీత కులాల ఐక్యవేదిక పనిచేస్తుందని, గీత కార్మికుల అత్యంత వెనుకబడి ఉన్నారని, రాజకీయపరంగా ,ఉద్యోగ పరంగా, విద్యాపరంగా, అత్యంత వెనుకబడి ఉన్నారు అందరం కలిసి గీత కార్మికుల భవిష్యత్ మార్చడానికి ముందడుగు వేద్దామని ఈ యొక్క కార్యక్రమంలో తెలియజేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి ఆనందపురం, గొట్టిపిల్లి ,గ్రామాల నుంచి భారీ సంఖ్యలో యువతీ ,యువకులు గీత కార్మికులు ,మహిళలు హాజరై ఉద్యోగ అవకాశాలపై వివరాలు తెలుసుకుని , యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ఉద్దేశంతో నిర్వహించిన యొక్క కార్యక్రమాన్నికి విశేష స్పందన లభించింది. యువత భవిష్యత్తు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు గీత కులాల ఐక్యవేదిక నిరంతరం కృషి చేస్తుందని నిర్వాహకులు తెలియజేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో గీత కులాల ఐక్యవేదిక వైస్ ప్రెసిడెంట్ చెల్లి బోయిన గోవింద్, రేకుల కృష్ణ గౌడ్, మహిళ విభాగ జనరల్ సెక్రెటరీ కుప్ప రామలక్ష్మి, కోశాధికారి కేసు బోయిన అప్పలరాజు, ఆడిటర్ కేతు ఆనంద్, సంఘం నాయకులు సంపంగి వాసు, సంపంగి మంగరాజు, నోట్ల శ్రీను, యాత సంగం నాయకులు బుత్తల రాజేష్, ముడసల శ్రీను, గండి బోయిన రాంబాబు, కుప్ప సూరిబాబు, కుప్ప చెంచునాయుడు, పీతల పైడమ్మ, మరియు జై జవాన్ ఫౌండేషన్ సభ్యులందరూ పాల్గొన్నారు.

# ఒడిశా బృందం అధ్యయనం..!

**ఆనందపురం సిటిజన్ టైమ్స్ ఆగస్టు 24**

ఒడిశా రాష్ట్రం నుంచి వచ్చిన ఎస్‌సీజీ సభ్యులు, 'లఖపతి దీదీ' కార్యక్రమం ప్రోగ్రాం మేనేజర్ దినేష్ ఆధ్వర్యంలో స్థానిక మహిళా సంఘాల ఆధ్వర్యంలో కొనసాగుతున్న వివిధ కార్యక్రమాలను పరిశీలించారు. స్థానికంగా మహిళా సంఘాలు చేపడుతున్న కార్యకలాపాలను అధ్యయనం చేసి, వాటి అమలు తీరును తెలుసుకునేందుకు ఈ బృందం సందర్శనకు వచ్చినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా మహిళా సంఘాల సభ్యులు నిర్వహిస్తున్న చేపల పెంపకం, హెర్బల్ ఉత్పత్తులు, విత్తనాల కార్యక్రమాలు, విత్తన మూలధన వినియోగం తదితర కార్యక్రమాలను బృందం పరిశీలించింది. అలాగే 'మన డబ్బు--మన లెక్కలు', మహిళా మార్ట్, సీహెచ్‌సీ కేంద్రం ద్వారా అందుతున్న సేవల గురించి వివరాలు తెలుసుకున్నారు. రైతులకు తక్కువ ధరలకు ట్రాక్టర్లు, వ్యవసాయ పనిముట్లు అందుబాటులోకి తీసుకురావడంలో చేపడుతున్న చర్యలను కూడా పరిశీలించారు. మహిళా సంఘాల ఆధ్వర్యంలో చేపడుతున్న వివిధ కార్యక్రమాలను అధ్యయనం చేసి, వాటి ద్వారా మహిళలు, రైతులకు కలుగుతున్న ప్రయోజనాలను తెలుసుకుని సంబంధిత ప్రభుత్వ



అధికారులకు తెలియజేయాలనే ఉద్దేశంతో ఒడిశా బృందం ఈ పర్యటన చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా డీఆర్‌డీఏకు చెందిన ప్రాజెక్టు మేనేజర్ వైదేహి మాట్లాడుతూ మహిళా సంఘాల సభ్యులు చేపడుతున్న కార్యక్రమాల గురించి బృందానికి వివరించామన్నారు. ముఖ్యంగా విద్య, ఆరోగ్యం, జీవనోపాధుల మెరుగుదల, మహిళల ఆర్థిక సాధికారతకు చేపడుతున్న కార్యక్రమాలపై విశ్లేషణాత్మకంగా ఆ బృందానికి వివరించడం జరిగిందని పేర్కొన్నారు. స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పిస్తూ, కుటుంబ ఆర్థిక స్థితిగతులను మెరుగుపరిచే దిశగా చేపడుతున్న చర్యలను వివరించారు. కార్యక్రమంలో ఎంఎస్‌సీల సభ్యులు, ఎంఎస్ అకౌంటెంట్ ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఆనందపురంలో వైభవంగా శ్రీ భూలోకమాత పండగ మహోత్సవం



**ఆనందపురం, సిటిజన్ టైమ్స్, ఆగస్టు 24:**

మండల కేంద్రమైన ఆనందపురంలో గ్రామ దేవత శ్రీ శ్రీ భూలోకమాత వార్షిక పండగ మహోత్సవం అత్యంత భక్తిశ్రద్ధలతో, అంగరంగ వైభవంగా జరిగింది. డప్పు వాయిద్యాలు, తీన్మార్ నృత్యాలు, మహిళల కోలాటాల నడుమ అమ్మవారిని గ్రామ పురవీధుల్లో భారీ ఎత్తున ఊరేగించారు. ఈ వేడుకల్లో ఆనందపురంతో పాటు పరిసర గ్రామాల నుంచి వేలాదిగా తరలివచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు పట్టుచీరలు సమర్పించడంతో పాటు, కోళ్లు, మేకలతో మొక్కుబడులు చెల్లించుకుని తమ భక్తి ప్రపత్తులను చాటుకున్నారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాల పంపిణీ జరిగింది. ఈ పండగను ఆనందపురం గ్రామ ప్రముఖులు చందక బంగారునాయుడు తనయుడు చందక జనార్ధన నాయుడు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, స్థానిక ప్రజల సమష్టి సహకారంతో దిగ్విజయంగా నిర్వహించారు.

# టీటీడీ కల్యాణ మండపం అత్యాధునికీకరణకు చర్యలు

### స్థలాలను పరిశీలించిన కలెక్టర్ అభిషిక్త్ కిషోర్, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్

### సమగ్ర సర్వే నివేదిక సమర్పించాలని ఆదేశం



**విశాఖపట్నం, సిటిజన్ టైమ్స్, ఆగస్టు 24:**

నగరంలోని టీటీడీ కల్యాణ మండపాన్ని రాష్ట్రంలోనే అత్యుత్తమంగా, అత్యాధునిక సదుపాయాలతో పునరాభివృద్ధి చేసేందుకు కార్యాచరణ చేపడుతున్నట్లు విశాఖ జిల్లా కలెక్టర్, జీవీఎంసీ ప్రత్యేక అధికారి ఎం. అభిషిక్త్ కిషోర్ తెలిపారు. సోమవారం జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్‌తో కలిసి ఆయన ఎంవీపీ కాలనీలోని టీటీడీ కల్యాణ మండపం, కార్యాలయ భవనం, ఖాళీ స్థలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా స్థలాల విస్తీర్ణం, ప్రస్తుత వినియోగ వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పరిసర భవనాలు, ఖాళీ ప్రదేశాలపై పూర్తి వివరాలతో సమగ్ర సర్వే నిర్వహించి వెంటనే నివేదిక సమర్పించాలని రెవెన్యూ, టీటీడీ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ కె. శివప్రసాద్, తహసీల్దార్ ప్రసాద్, టీటీడీ మేనేజర్ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన సంక్షేమ వసతి గృహాలను పరిశీలించిన డైరెక్టర్ భార్గవి



**విశాఖపట్నం,సిటిజన్ టైమ్స్, ఆగస్టు 24:**

గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ ఎస్. భార్గవి సోమవారం సాయంత్రం విశాఖపట్నంలోని ఎంవీపీ కాలనీ-1, 2 మహిళా వసతి గృహాలను సందర్శించి, అక్కడి వసతులను పరిశీలించారు. వసతి గృహాల్లో విద్యార్థినులకు అందిస్తున్న భోజనం, వసతి, ఇతర మౌలిక సదుపాయాలను పరిశీలించిన ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థినులకు నాణ్యమైన భోజనం, మెరుగైన వసతులు అందేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. జిల్లా గిరిజన సంక్షేమ అధికారి సురేష్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# మట్టిలో మాణిక్యం.. కరాటేలో మెరిసిన శౌంర్యం ముద్దుబిడ్డ జ్యోత్స్న



విశాఖపట్నం జిల్లా,ఆనందపురం, సిటిజన్ టైమ్స్ ఆగస్టు 24



సాధించాలనే పట్టుదల ఉంటే పేదరికం అడ్డంకి కాదని నిరూపించింది శౌంర్యం గ్రామానికి చెందిన బొద్దపు జ్యోత్స్న. మట్టిలో పుట్టిన మాణిక్యంలా మెరిసి, కరాటే క్రీడలో అద్భుత ప్రతిభ కనబరుస్తూ రెండు పతకాలను సాధించింది. ఈనెల 22, 23 తేదీల్లో విశాఖపట్నంలోని స్వర్ణ భారతి ఇండోర్ స్టేడియంలో జరిగిన 3వ వైజాగ్ ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్లో జ్యోత్స్న 16 సంవత్సరాల 38 కిలోల విభాగం కుమితి(ఫైట్)లో గోల్డ్ మెడల్, 16 సంవత్సరాల ఖతా విభాగంలో సిల్వర్ మెడల్ సాధించి సత్తా చాటింది. విశాఖపట్నం జిల్లా ఆనందపురం మండలం శౌంర్యం గ్రామానికి చెందిన జ్యోత్స్న, ప్రస్తుతం ప్రగతి ఒకేషనల్ జూనియర్ కాలేజీలో ఇంటర్ మొదటి సంవత్సరం (ఫీూఎఔ) చదువుతోంది. చదువుతో పాటు తనకు ఎంతో ఇష్టమైన మార్షల్ ఆర్ట్స్‌లో శిక్షణ పొందుతూ, క్రీడల్లోనూ రాణిస్తోంది.

**పేదరికాన్ని పట్టించుకోని ప్రతిభ.. తల్లిదండ్రుల త్యాగమే బలం**

జ్యోత్స్న కుటుంబంలో ఇద్దరు ఆడపిల్లలు. తల్లిదండ్రులు కూలి పనులు చేసుకుంటూ తమ పిల్లలను చదివించుకుంటున్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ, తమ చిన్న కుమార్తెకు ఇష్టమైన మార్షల్ ఆర్ట్స్‌లో శిక్షణ ఇప్పిస్తూ ఆమె ప్రతిభను ప్రోత్సహిస్తున్నారు. తల్లిదండ్రుల కష్టం, గురువుల శిక్షణ, తనలోని పట్టుదల కలిసివచ్చి జ్యోత్స్నను విజయపథంలో నడిపిస్తున్నాయి. కష్టపడితే ఏ నేపథ్యం నుంచైనా విజయాన్ని సాధించవచ్చని ఆమె రెండు పతకాలతో నిరూపించింది. జ్యోత్స్న సాధించిన విజయాన్ని కోచ్ పోతిన ప్రవీణ్ తెలియజేశారు. "మట్టిలో మాణిక్యాలు పుడతాయి.. కానీ వాటిని వెలుగులోకి తీసుకురావాలంటే తల్లిదండ్రుల త్యాగం, గురువుల ప్రోత్సాహం, పిల్లల పట్టుదల అవసరం. జ్యోత్స్న సాధించిన ఈ విజయం శౌంర్యం గ్రామానికే కాదు.. ప్రతి పేద కుటుంబంలోని ప్రతిభావంతమైన బిడ్డకు స్ఫూర్తి." భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మరిన్ని పతకాలు సాధించి తల్లిదండ్రులకు, గ్రామానికి, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని జ్యోత్స్నను పలువురు అభినందించారు. "నీ ప్రయాణం ఇప్పుడే మొదలైంది జ్యోత్స్న.. ఈ బంగారు అడుగులు రేపటి గొప్ప విజయాలకు బాటలు వేయాలి!"

# లవ్ జిహాద్ పై బీజేపీ నాయకులు పోలీసులకు ఫిర్యాదు



**ఆనందపురం,సిటిజన్ టైమ్స్ ఆగస్టు 24**

ఇటీవల కాకినాడ లో జరిగిన ఏఈ నూకరాజు కుటుంబం ఆత్మహత్య ఉదంతంపై భారతీయ జనతా పార్టీ తీవ్రంగా స్పందించింది. ఈ మరణాలకు కారకుడైన సాదిక్ ఖాన్ ను అత్యంత కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేసారు. ఇలా హిందూ అమ్మాయిలను పరిచయం చేసుకొని, ప్రైవేట్ ఫోటోలు తీసుకొని, వాటిని చూపించి బ్లాక్మెయిల్ చేసి కోట్లు దండుకుని ఇస్లాం మతం స్వీకరించమని, లేదంటే అవి బయట పెడతానని యావత్ కుటుంబాన్ని పొట్టన పెట్టుకున్న ఇటువంటి ఉన్మాదుల్ని, ఉగ్రవాదులను తీవ్రంగా శిక్షిస్తూ దేశ బహిష్కరణ చేయాలని కోరుతూ బిజెపి రాష్ట్ర మీడియా ప్రతినిధి మరియు ఆనందపురం మండల ఇంచార్జి కె ఎన్ పి చక్రవర్తి ఆనందపురం పోలీసు స్టేషన్ లో ఎఫ్ ఐ సూర్యనారాయణ ను కలసి ఫిర్యాదు చేశారు. లవ్ జిహాద్ అనే పేరు మీద భవిష్యత్తులో ఇటువంటివి జరగకుండా, మహిళలనుండి వచ్చే చిన్న ఫిర్యాదునైనా పెద్ద దృష్టితో పట్టించుకుంటే ఇటువంటి అనర్థాలు జరగకుండా ఉంటుందని అభ్యర్థించారు. మండల అధ్యక్షురాలు పిళ్ళా విజయ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి అతిదిగా మరియు ఫిర్యాదిదారుగా రాష్ట్ర నాయకులు చక్రవర్తి మరియు బిజెపి సీనియర్ నాయకులు సింహాచలం ట్రస్ట్ బోర్డు సభ్యులు వేదుల దక్షిణామూర్తి, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు వర్షం వెంకట్, జిల్లా ఎక్సక్యూటివ్ మెంబెర్ మీసాల రామునాయుడు, జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి డి పి రాజు, మండల ఉపాధ్యక్షులు పాండ్రంకి గోవింద్, కోశాదికారి గండ్రేడ్డి వెంకట రావు, ఇల్లిపిల్లి అచ్యుత్ రావు బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# గల్లంతైన మత్స్యకారుల కోసం గాలింపు ముమ్మరం చేయాలి

**రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు ఎంపీ హరీష్ బాలయోగి విజ్ఞప్తి**



**అమలాపురం, సిటిజన్ టైమ్స్, ఆగస్టు 24**

డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఓడలరేవు నుంచి సముద్రంలోకి వెళ్లి గల్లంతైన ఏడుగురు మత్స్యకారుల ఆచూకీ కోసం గాలింపు చర్యలను మరింత ముమ్మరం చేయాలని అమలాపురం ఎంపీ గంటి హరీష్ బాలయోగి కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను కోరారు. ఆగస్టు 3న చేపల వేటకు వెళ్లిన వీరు గడువు ముగిసినా తిరిగి రాకపోవడంతో కుటుంబాల్లో తీవ్ర ఆందోళన నెలకొందని మంత్రికి వివరించారు. ప్రస్తుతం కోస్ట్ గార్డ్, నౌకాదళం, డోర్నియర్ విమానాలు గాలిస్తున్నప్పటికీ, పడవలో ఎలాంటి ట్రాకింగ్ పరికరాలు లేకపోవడం వల్ల ఆచూకీ కనుగొనడం సవాలుగా మారిందని తెలిపారు. సముద్ర ప్రవాహాల దృష్ట్యా బోటు పొరుగు దేశాల పరిధిలోకి కొట్టుకుపోయే అవకాశం ఉన్నందున మయన్మార్, బంగ్లాదేశ్, శ్రీలంక వంటి దేశాల శోధన రక్షణ విభాగాలతో అంతర్జాతీయ సమన్వయాన్ని వేగవంతం చేయాలని కోరారు. వెంట తీసుకెళ్లిన ఆహార నిల్వల గడువు కూడా ముగిసిపోవడంతో ప్రతి నిమిషం ఎంతో కీలకమని, తక్షణమే అదనపు నౌకలు, అధునాతన సాంకేతిక వనరులను రంగంలోకి దించి మత్స్యకారులను సురక్షితంగా రక్షించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# పులివెందులలో ట్రాఫిక్ పోలీసుల వాహన తనిఖీలు.

**పులివెందుల సిటిజన్ టైమ్స్ ఆగస్టు 24**

కడప జిల్లా పులివెందుల పట్టణంలో ట్రాఫిక్ పోలీసులు వాహన తనిఖీలను ముమ్మరం చేశారు. జిల్లా ఎస్పీ షెల్కే నచికెత్ ఆదేశాలతో పులివెందుల డి.ఎస్.పి మురళి నాయక్ ఆధ్వర్యంలో పట్టణంలోని స్థానిక పూలంగళ్ల సర్కిల్ వద్ద ట్రాఫిక్ సీఐ ప్రసాదరావు ప్రత్యేకంగా వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్కిల్ మీదుగా రాకపోకలు సాగిస్తున్న ద్విచక్ర వాహనాలు, కార్లు, ఇతర వాహనాలను పోలీసులు ఆపి తనిఖీ చేశారు. వాహనదారుల డ్రైవింగ్ లైసెన్స్, ఆర్సీ, ఇన్సూరెన్స్ తదితర వాహన పత్రాలను పరిశీలించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, వాహనాలను నిబంధనలకు అనుగుణంగా నడపాలని సూచించారు. అలాగే వాహనం నడుపుతున్న సమయంలో మొబైల్ ఫోన్ వినియోగించడం, ట్రిపుల్ రైడింగ్, అతివేగం, సిగ్నల్ జంపింగ్ వంటి ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలకు పాల్పడితే చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు. పట్టణంలో రోడ్డు ప్రమాదాలను నివారించడంతో పాటు ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, ప్రజల భద్రతే లక్ష్యంగా ఈ తనిఖీలు నిర్వహిస్తున్నట్లు ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. వాహనదారులు పోలీసులకు సహకరించి ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని కోరారు. ప్రజల ప్రాణ భద్రత కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, ముఖ్యంగా యువత వాహనాలను అతివేగంగా నడపకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసులు సూచించారు. రానున్న రోజుల్లో కూడా పులివెందుల పట్టణంలో ట్రాఫిక్ నిబంధనలపై ప్రత్యేక తనిఖీలు కొనసాగుతాయని స్పష్టం చేశారు.



# విశాఖ ఎయిర్‌పోర్ట్ కాంట్రాక్ట్ కార్మికులకు న్యాయం చేయాలి

**మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్, తెలుగు శక్తి బి.వి.రామ్ డిమాండ్**





**విశాఖపట్నం, సిటిజన్ టైమ్స్, ఆగస్టు 24**

విశాఖ ఎయిర్‌పోర్ట్ మార్పుతో 170 కుటుంబాల భవిష్యత్తు ప్రశ్నార్థకం ప్రత్యామ్నాయ ఉపాధి లేదా తగిన ఆర్థిక పరిహారం అందించాలని డిమాండ్ విశాఖపట్నం ఎయిర్‌పోర్ట్‌లో రెండు దశాబ్దాలకు పైగా సేవలందించిన సుమారు 170 మంది కాంట్రాక్ట్ కార్మికుల భవిష్యత్తును ప్రభుత్వం విస్మరించడం దారుణమని మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్, తెలుగు శక్తి అధినేత బి.వి.రామ్ మండిపడ్డారు. సోమవారం తెలుగు శక్తి ఆధ్వర్యంలో కార్మికులకు మద్దతుగా నిర్వహించిన కార్యక్రమంలో వారు మాట్లాడారు. ఎయిర్‌పోర్ట్ కార్యకలాపాల మార్పు పేరుతో ఏళ్ల తరబడి పనిచేసిన కార్మికులను ఒక్కసారిగా రోడ్డున పడేయడం ఏమాత్రం సమర్థనీయం కాదని, వారి కుటుంబాల జీవనోపాధికి ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలని స్పష్టం చేశారు. సుమారు 60 కిలోమీటర్ల దూరంలో ఉన్న భోగాపురం విమానాశ్రయంలో ఉద్యోగాలు ఇస్తామనడం సరైన పరిష్కారం కాదని, తక్కువ వేతనాలతో రోజువారీ ప్రయాణ ఖర్చులు భరించడం కార్మికులకు తీవ్ర ఆర్థిక భారమవుతుందని నేతలు పేర్కొన్నారు. భోగాపురంలో వెళ్లలేని సీనియర్ కార్మికులకు వారి సేవా కాలాన్ని బట్టి న్యాయమైన ఆర్థిక సెటిల్‌మెంట్ ఇవ్వాలని, యువ కార్మికులకు తగిన ప్రత్యామ్నాయ ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే స్పందించి కార్మికులతో చర్చలు జరపాలని, న్యాయం జరిగేంత వరకు తమ పోరాటం ఆగదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకటరామయ్య, మాజీ డిప్యూటీ మేయర్ జియాని శ్రీధర్, జడ్పీటీసీ దొండా రాంబాబు, ప్రజా గాయకుడు దేవిశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శక ఓటర్ల జాబితాకు రాజకీయ పార్టీలు సహకరించాలి-రోల్ అబ్జర్వర్ ఎస్. భార్గవి





**విశాఖపట్నం, సిటిజన్ టైమ్స్, ఆగస్టు 24**

పారదర్శక ఓటర్ల జాబితా రూపకల్పనకు అన్ని రాజకీయ పార్టీలు పూర్తి సహకారం అందించాలని, ముసాయిదా జాబితాపై ఏవైనా అభ్యంతరాలు ఉంటే ఆధారాలతో లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయాలని విశాఖ జిల్లా రోల్ అబ్జర్వర్, గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ ఎస్. భార్గవి కోరారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ తో కలిసి వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఈఆర్వోలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఓటరు నమోదు, ఫారాల పరిశీలన, పెండింగ్ దరఖాస్తులపై చర్చించారు. జిల్లాలో ఓటర్ ఎన్యుమరేషన్ పురోగతిపై సంతృప్తి వ్యక్తం చేసిన రోల్ అబ్జర్వర్, యువ ఓటర్ల నమోదును మరింత వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో సమగ్ర తనిఖీలు చేపట్టాలని, డూప్లికేట్ ఓటర్లు, పేర్ల సవరణలపై వచ్చే ఫిర్యాదులను వేగంగా పరిశీలించి పరిష్కరించాలని సూచించారు. కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ మాట్లాడుతూ, తొలగించిన పేర్ల పునఃపరిశీలనలో నిబంధనల ప్రకారం ధ్రువీకరణ పత్రాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, కొత్త పోలింగ్ కేంద్రాలకు బూత్ లెవెల్ ఏజెంట్లను నియమించాలని పార్టీలను కోరారు. ఈ సమావేశంలో జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, డీఆర్వో విశ్వేశ్వరనాయుడు, వివిధ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగులకు 'కర్మయోగి' శిక్షణ తప్పనిసరి -కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్




**విశాఖపట్నం, ఆగస్టు 24 (సిటిజన్ టైమ్స్)**

కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'ఐజీవోటీ కర్మయోగి' ఆన్‌లైన్ శిక్షణ కోర్సులను జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది నూరు శాతం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ స్పష్టం చేశారు. ప్రజాసేవలో నాణ్యతా ప్రమాణాలు పెంచేందుకు నిరంతర అభ్యాసం, వృత్తి నైపుణ్యాభివృద్ధి అత్యంత కీలకమని ఆయన పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన పీజీఆర్ఎస్ (ప్రజా సమస్యల పరిష్కార వేదిక) అనంతరం అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కర్మయోగి కోర్సుల ద్వారా ఉద్యోగుల్లో వృత్తిపరమైన బాధ్యత, సామర్థ్యాలు, ప్రజలకు మెరుగైన సేవలందించే దిశగా అవగాహన పెరుగుతాయని తెలిపారు. ప్రతి అధికారి, ఉద్యోగి తమ విధులకు సంబంధించిన నిర్దేశిత కోర్సులను పూర్తి చేసి సర్టిఫికెట్లు సాధించేలా ఆయా శాఖాధిపతులు ప్రత్యేక చొరవ చూపాలని ఆదేశించారు. జిల్లాలోని శాఖల వారీగా కోర్సుల పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని, ఇప్పటివరకు శిక్షణ పూర్తి చేయని సిబ్బందితో వెంటనే పూర్తి చేయించేందుకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పాలనలో పారదర్శకత, వేగవంతమైన సేవలందించడమే లక్ష్యంగా ఉద్యోగులంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

# ఘనంగా శ్రీ దుర్గా భవాని అమ్మవారి 8వ వార్షికోత్సవ వేడుకలు





**ఆనందపురం, సిటిజన్ టైమ్స్, ఆగస్టు 24**

ఆనందపురం గ్రామం ఎస్సీ–బీసీ కాలనీలో వెలసిన శ్రీశ్రీశ్రీ దుర్గా భవాని అమ్మవారి 8వ (అష్టమ) వార్షికోత్సవ వేడుకలు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో జరిగాయి. శ్రావణ మాసం సందర్భంగా మూడు రోజుల పాటు నిర్వహించిన ఈ ఉత్సవాల్లో భాగంగా ఆఖరి రోజున అమ్మవారికి విశేష పూజా కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. తెల్లవారుజామున 4 గంటల నుంచే ఆలయంలో వేద మంత్రోచ్ఛారణల నడుమ అమ్మవారికి పంచామృతాభిషేకాలు, సహస్రనామార్చనలు చేపట్టారు. అనంతరం వేద పండితుల ఆధ్వర్యంలో గణపతి పూజ, పుణ్యాహవాచనం, అష్ట దిక్పాలక సహిత సర్వతోభద్ర మండపారాధన, చండీ హోమం నిర్వహించి భక్తిశ్రద్ధలతో పూర్ణాహుతి సమర్పించారు. ఈ వార్షికోత్సవ వేడుకలకు ఆనందపురం పరిసర గ్రామాల నుంచే కాకుండా సుదూర ప్రాంతాల నుంచి కూడా భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. పూజా కార్యక్రమాల అనంతరం మధ్యాహ్నం ఆలయ ప్రాంగణంలో దాదాపు 2,000 మంది భక్తులకు అన్న సమారాధన (మహా అన్నదానం) కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం వేళ ఆనందపురం గ్రామంలో వేలాది మంది భక్తుల జయజయధ్వానాలు, మంగళవాయిద్యాల నడుమ అమ్మవారి గ్రామోత్సవం (భారీ ఊరేగింపు) కన్నులపండువగా సాగింది. దారిపొడవునా భక్తులు అమ్మవారికి హారతులు పట్టి ఘనంగా స్వాగతం పలికారు. ఈ వార్షికోత్సవ మహోత్సవాల్లో శ్రీ దుర్గా భవాని అమ్మవారి ఆలయ కమిటీ ప్రతినిధులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. భక్తులందరికీ తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.

# సీఎం సహాయనిధి చెక్కు అందజేత...!



**ఆనందపురం: సిటిజన్ టైమ్స్ ఆగస్టు 24**

ఆనందపురం మండలం పాలవలస పంచాయతీ గుడిలోవ గ్రామానికి చెందిన కోరాడ రామయ్యమ్మకు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, పొల్యూషన్ బోర్డ్ మెంబర్ పంచకర్ల సందీప్ లు సీఎం సహాయ నిధి కింద 45 వేల రూపాయలు చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో భీమిలి నియోజకవర్గం టిడిపి ఉపాధ్యక్షులు మద్ది శేఖర్, క్లస్టర్ ఇంచార్జ్ మీసాల సత్యనారాయణ, గ్రామ పార్టీ అధ్యక్షుడు పాలవలస నారాయణరావు, పోలిపల్లి పృథ్వి, బిజెపి నాయకుడు కోరాడ శంకరరావు తదితరులు పాల్గొన్నారు.


# క్రీడా పోటీల్లో గుడిలోవ విద్యార్థుల ప్రతిభ



**ఆనందపురం, సిటిజన్ టైమ్స్ ఆగస్టు 24**

అనంతపురం జిల్లా పామిడిలోని బీవీకే పాఠశాలలో ఆదివారం నిర్వహించిన ప్రాంతస్థాయి ఖేల్‌కుద్ క్రీడా పోటీల్లో గుడిలోవ విజ్ఞాన విహార విద్యార్థులు సత్తా చాటినట్లుగా విద్యాలయం కమిటీ సభ్యులు బాలి రవి సోమవారం వెల్లడించారు. యోగా లో అండర్--14 బాలుర విభాగంలో గుడిలోవ విద్యార్థులు ప్రథమ స్థానం సాధించారు. 600 మీటర్ల పరుగులో పి. బాలరాజు ప్రథమ స్థానం, బి. స్నేహ మాధురి ద్వితీయ స్థానం సాధించారు. 400 మీటర్ల పరుగులో వై. హరినాథ్ ద్వితీయ స్థానం, జావెలిన్ త్రోలో కే. కౌశిక్ ద్వితీయ స్థానం, 100 మీటర్ల పరుగులో ఏ. అమృత ద్వితీయ స్థానం కైవసం చేసుకున్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులు హైదరాబాద్‌లో జరగనున్న దక్షిణ మధ్య క్షేత్రస్థాయి పోటీలకు అర్హత సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాల యాజమాన్యం సోమవారం అభినందించింది.

# అనారోగ్యంతో బాధపడుతున్న బాలుడికి సీఎం సహాయ నిధి చెక్కు అందజేత



**విశాఖపట్నం, సిటిజన్ టైమ్స్, ఆగష్టు 24::**

విశాఖ తూర్పు నియోజకవర్గం, ఆరిలోవ 11వ వార్డు పాత ఆరిలోవ ప్రాంతానికి చెందిన మొల్లి రాంజీ, వెంకటలక్ష్మి దంపతుల కుమారుడు మొల్లి సోనిక్ శ్రీ రాజ్ తీవ్ర అనారోగ్య సమస్యతో బాధపడుతున్నారు. బాధితుడి కుటుంబ పరిస్థితిని తెలుసుకున్న విశాఖ తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు చొరవ తీసుకుని ముఖ్యమంత్రి సహాయ నిధి కింద ఎల్ఓసి ద్వారా రూ. 2,00,441/- ఆర్థిక సహాయాన్ని మంజూరు చేయించారు. ఈ మేరకు సంబంధిత చెక్కును ఎమ్మెల్యే స్వయంగా బాధిత కుటుంబం ఇంటికి వెళ్లి వారికి అందజేసి, బాలుడి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు ముగడ రాజారావు, ఇంచార్జ్ రాగతి అచ్యుత్ రావు, ఒమ్మి అప్పలరాజు, గాడి సత్యం, బీజేపీ నాయకులు మధుపాడ సన్యాసిరావు, రేఖా జ్యోతి, జనసేన వార్డు అధ్యక్షులు సారిపల్లి రాము, టీడీపీ నాయకులు కాకి గంగరాజు, మూది అప్పారావు, ఎస్.కె. కలిశా, బర్రి సూర్యనారాయణ, పేపర్ నాయుడు, లింగం సత్యనారాయణ, చింతలపాటి ఆదినారాయణ రాజు, బోయి శ్రీను, రంగాల మంగరాజు, పచ్చిపాల శ్రీను, సబవరపు అప్పలనాయుడు, కొల్లి ఎర్రాజీరావు, పిట్ట దేవుడు, బోద లక్ష్మణరావు, లింగబోతు అప్పారావు, లొడగల రమణ, వెంకటేశ్వరరావు, ఎస్.కె. బాబా, గంగరాజు, ఎస్.కె. బాబ్జి, పద్మజాను, మహిళా ప్రతినిధులు మజ్జి లక్ష్మి, చందక లలిత, కోడూరి జ్యోతిర్మయి, సీత తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

### జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ -పెందుర్తి జోనల్ పీజీఆర్ఎస్‌లో కమిషనర్‌కు నేరుగా 24 వినతులు

### అక్రమ నిర్మాణాలు, ఆక్రమణలను ప్రారంభంలోనే అరికట్టాలని టౌన్ ప్లానింగ్ అధికారులకు ఆదేశం

### కమిషనర్ చొరవను అభినందిస్తూ అభివృద్ధి పనులపై వినతులు అందించిన ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు

**విశాఖపట్నం, సిటిజన్ టైమ్స్, ఆగష్టు 24::**

ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) ద్వారా ప్రజల నుంచి అందే వినతులు, ఫిర్యాదుల పరిష్కారంలో అధికారులు అలసత్వం, నిర్లక్ష్యం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ స్పష్టం చేశారు. సోమవారం పెందుర్తి జోనల్ కార్యాలయంలో నిర్వహించిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో ఆయన స్వయంగా పాల్గొని ప్రజల నుంచి 24 అర్జీలను స్వీకరించారు. ఇందులో టౌన్ ప్లానింగ్‌కు 11, ఇంజినీరింగ్‌కు 6, రెవెన్యూకు 2, హార్టికల్చర్‌కు ఒకటి చొప్పున అందగా, నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు 4 వినతి పత్రాలను సమర్పించారు. జోనల్ స్థాయికి వచ్చి ప్రజల సమస్యలను నేరుగా వింటున్న కమిషనర్ తీరును ఎమ్మెల్యే ఈ సందర్భంగా అభినందించారు. ఒకే సమస్యపై ప్రజలు పదేపదే కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి రాకూడదని, అందిన ప్రతి అర్జీని క్షేత్రస్థాయిలో పరిశీలించి నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. అనంతరం జీవీఎంసీ ప్రధాన కార్యాలయ పీజీఆర్ఎస్‌తో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అనుసంధానమై అధికారులకు మార్గదర్శనం చేశారు. ఆ తర్వాత నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఇంజినీరింగ్ పనుల పురోగతిపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం





చేస్తూ, విధుల్లో అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదని అధికారులను హెచ్చరించారు. పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూపర్‌వైజింగ్ ఇంజనీర్‌ను ఆదేశించారు. అధిక సంఖ్యలో ఫిర్యాదులు వస్తున్న టౌన్ ప్లానింగ్ విభాగంపై ప్రత్యేక దృష్టి సారించాలని, వార్డు కార్యదర్శులు క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షిస్తూ అక్రమ నిర్మాణాలు, ఆక్రమణలను ఆదిలోనే అడ్డుకోవాలని సూచించారు. జోనల్ పరిధిలోని అన్ని విభాగాల్లోనూ అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని జోనల్ కమిషనర్ హెచ్. శంకర్రావుకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షక ఇంజనీర్ కె. శ్రీనివాసరావుతో పాటు పలువురు ఇంజినీరింగ్, రెవెన్యూ, టౌన్ ప్లానింగ్ అధికారులు పాల్గొన్నారు.

# ఎత్తులకు పైఎత్తులతో ముగిసిన ఏపీ రాష్ట్ర ర్యాంకింగ్ చెస్ టోర్నీ

### విశాఖలో ఘనంగా ముగిసిన రాష్ట్రస్థాయి పోటీలు













**విశాఖపట్నం, సిటిజన్ టైమ్స్, ఆగష్టు 24:**

విశాఖపట్నం మద్దిలపాలెంలోని కాకతీయ కన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఫస్ట్ ర్యాంకింగ్ చెస్ టోర్నమెంట్ --2026 విజయవంతంగా ముగిసింది. ఆంధ్ర చెస్ అసోసియేషన్ మరియు ఆల్ విశాఖ చెస్ అసోసియేషన్ సహకారంతో, చతురంగ చెస్ అకాడమీ ఆధ్వర్యంలో ఈ పోటీలు జరిగాయి. అండర్-6 నుంచి అండర్-16 వరకు బాలురు, బాలికలకు ప్రత్యేకంగా మొత్తం 12 విభాగాల్లో పోటీలు నిర్వహించారు. పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విజేతలకు బహుమతుల ప్రదానం జరిగింది. ప్రతి కేటగిరీలో మొదటి మూడు స్థానాలు సాధించిన వారికి ట్రోఫీలు, 4 నుంచి 10వ స్థానాల్లో నిలిచిన వారికి మెడల్స్ అందించారు. మొత్తం 36 ట్రోఫీలు, 84 మెడల్స్‌ను క్రీడాకారులకు అందజేశారు.

**విభాగాల వారీగా విజేతలు:**

అండర్-6: జైదత్త్ బట్, లక్ష్మీ నారాయణి వి
అండర్-8: ధనుష్ పిల్లా, వేద సాయి శ్రీ భస్వా
అండర్-10: లక్షిత్ గుట్టి, అశ్రీతా దుబే
అండర్-12: చెల్లూరి నవీష్, శ్రీ నందన దత్తు
అండర్-14: కొల్లూరి వినాయక్, హిమీషా ఎన్
అండర్-16: చాణక్య సాయి, తన్మయి

ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆల్ విశాఖ చెస్ అసోసియేషన్ అధ్యక్షులు రంగాల బాబురావు మాట్లాడుతూ.. "గమ్యం ఎంత దూరంలో ఉన్నా ప్రయాణం మొదటి అడుగుతోనే మొదలవుతుంది" అని క్రీడాకారుల్లో ఉత్సాహం నింపారు. ఈ తొలి ర్యాంకింగ్ టోర్నీ ద్వారా వచ్చిన ప్రేరణతో తదుపరి టోర్నమెంట్లలో రాణించి, ఉత్తమ ర్యాంకింగ్‌లతో స్కూల్ నేషనల్స్‌కు ఎంపికవ్వాలని పిలుపునిచ్చారు. చీఫ్ ఆర్బిటర్ మణికంఠ, చతురంగ చెస్ అకాడమీ హెడ్ నీలిమ విజేతలకు ట్రోఫీలు, మెడల్స్ అందజేశారు. ఆంధ్ర చెస్ అసోసియేషన్ అధ్యక్షులు అడుసుమిల్లి సురేష్ నాయకత్వంలో జరిగిన ఈ టోర్నీ విజయవంతం కావడానికి సహకరించిన క్రీడాకారులు, తల్లిదండ్రులు, కోచ్‌లు మరియు ఆర్బిటర్లకు అసోసియేషన్ కృతజ్ఞతలు తెలిపింది.

# గత ప్రభుత్వంపై విజయసాయిరెడ్డి ఆరోపణలు సరికాదు

### జిల్లా వైఎస్ఆర్సీపి అధికార ప్రతినిధి కాశి రామకృష్ణ



**ముమ్మిడివరం సిటిజన్ టైమ్స్ ఆగస్టు 24**

మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి రాజకీయాలబ్ధి కోసం అంబేద్కర్ కోనసీమ జిల్లా వేదికగా చేసిన దారుణమైన, అబద్ధాలతో కూడిన వ్యాఖ్యలను వైఎస్సార్ అధికార ప్రతినిధి కాశి రామకృష్ణ తీవ్రంగా తప్పుపట్టారు... కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించకుండా గత ప్రభుత్వం పై ఆరోపణలు చేయడం భావ్యం కాదు పిఠాపురం పంచాయతీరాజ్ ఏఈ నూకరాజు కుటుంబంలో జరిగిన విషాదకర సంఘటన అత్యంత దురదృష్టకరం. అయితే, ఒక తీవ్రమైన నేరాన్ని మరియు ఒక కుటుంబపు వ్యక్తిగత విషాదాన్ని పక్కదోవ పట్టిస్తూ, దానిని వైఎస్సార్‌సీపీ కి ..మతపరమైన అంశాలకు ముడిపెట్టి శవ రాజకీయాలు చేయడాన్ని తీవ్రంగా నిరసిస్తున్నాను.. మరో తొమ్మిది టెర్రరిస్టు ముఠాలు ఉన్నాయని విజయ సాయి రెడ్డి పేర్కొనడం ఆధారాలు ఉంటే పోలీసులకు తెలియ చెప్పాలి .. ఈ విషయాలన్నీ విజయ్ సాయి రెడ్డికి ముందే తెలిస్తే పోలీసులకు ఎందుకు చెప్పలేదని ప్రశ్నిస్తున్నాను.. నేరం చేసిన వ్యక్తి ఏ మతానికి లేదా ఏ నేపథ్యానికి చెందినవాడైనా చట్టం దృష్టిలో క్రిమినల్ మాత్రమే. నిందితుడు షేక్ సాదిక్ ఖాన్ చేసిన బ్లాక్‌మెయిలింగ్, వేధింపులపై ఇప్పటికే కేసులు నమోదయ్యాయి, అతనిపై అత్యంత కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిందే..ఈ వ్యక్తిగత నేరంతో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఎటువంటి సంబంధం లేదు, వైఎస్సార్‌సీపీ హయాంలో అన్ని మతాల ప్రజలకు సమాన రక్షణ లభించింది. ఏనాడూ మత మార్పిడులను గానీ, అరాచక శక్తులను గానీ పార్టీ ప్రోత్సహించలేదు. కేవలం పొలిటికల్ మైలేజ్ కోసం ఒక తీవ్ర నేరానికి 'లవ్ జిహాద్', 'టెర్రరిస్ట్ ముఠాలు' అంటూ మత రంగు పులిమి ప్రజల మధ్య చిచ్చు పెట్టాలని చూడడం దారుణం. ఏఈ నూకరాజు కుటుంబ ఆత్మహత్య ఘటనపై పోలీసులు నిష్పాక్షికంగా, పారదర్శకంగా విచారణ జరపాలని పేర్కొన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పై బురద జల్లడమే ఏకైక లక్ష్యంగా విజయసాయిరెడ్డి ఇటువంటి సంచలన నాటకాలకు తెరలేపారని,బాధిత కుటుంబానికి పూర్తి సానుభూతి తెలియ చేస్తున్నాం. చట్ట ప్రకారం నిందితుడికి కఠిన శిక్ష పడేలా చూడాలే తప్ప, శవాలపై పేలాలు ఏరుకునే నీచమైన రాజకీయాలకు దిగొద్దని తీవ్రంగా హెచ్చరిస్తున్నట్లు వైఎస్ఆర్సిపి జిల్లా అధికార ప్రతినిధి కాశి రామకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు.

# నాన్-జి ఎం ఓపాప్‌కార్న్ మొక్కజొన్న హైబ్రిడ్ విత్తన ఆవిష్కరణ



**ముసునూరు: (సిటిజన్ టైమ్స్): ఆగస్టు: 24**

ఏలూరు జిల్లా, నూజివీడు నియోజకవర్గం, ముసునూరు మండలంలో నిర్వహించిన నాన్-జి ఎం ఓ పాప్‌కార్న్ మొక్కజొన్న హైబ్రిడ్ విత్తన ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భారత ఉపరాష్ట్రపతి సీ.పీ. రాధాకృష్ణన్ , ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ , ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి నారా లోకేష్ తో పాటు రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాన్-జి ఎం ఓపాప్‌కార్న్ మొక్కజొన్న హైబ్రిడ్ విత్తనాన్ని ఆవిష్కరించి, ఆధునిక వ్యవసాయ పద్ధతులు, నూతన సాంకేతిక పరిజ్ఞానం ద్వారా రైతులకు అధిక దిగుబడులు, మెరుగైన ఆదాయం అందించే అవకాశాలపై చర్చించారు. రైతుల సంక్షేమం, వ్యవసాయ రంగ అభివృద్ధి, రైతుల ఆదాయాన్ని పెంపొందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ఈ సందర్భంగా వివరించారు.

# రూ.2.3 కోట్ల సైబర్ మోసం!

### అచ్చంపేట యువకుడి కోసం బిహార్ పోలీసుల గాలింపు



**సిటిజన్ టైమ్స్ నాగర్ కర్నూల్ ఆగస్టు 24**

నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేటకు చెందిన యువకుడు రూ.2.3 కోట్ల సైబర్ మోసం కేసులో చిక్కుకున్నాడు. ఈ కేసుకు సంబంధించి బిహార్ రాష్ట్రంలో కేసు నమోదు కాగా, నిందితుడిగా అచ్చంపేటకు చెందిన అనిరుద్ అనే యువకుడిని పోలీసులు గుర్తించారు. దర్యాప్తులో భాగంగా బిహార్ పోలీసులు అచ్చంపేటకు వచ్చారు. ప్రస్తుతం పరారీలో ఉన్న అనిరుద్ ఇంటికి నోటీసులు అంటించారు. అంతేకాకుండా కాలనీలో టామ్‌టామ్ వేయించి ప్రజలకు సమాచారం ఇచ్చినట్లు వెల్లడించారు. నిర్ణీత గడువులోగా పోలీసుల ఎదుట హాజరుకావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. హాజరుకాకపోతే చట్టపరమైన చర్యలు తప్పవని, ఇంటిని వేలం వేసి ఆస్తులను జప్తు చేస్తామని బిహార్ పోలీసులు హెచ్చరించినట్లు సమాచారం. బిహార్‌కు చెందిన పలువురు వ్యక్తుల మొబైల్ ఫోన్లకు వివిధ లింకులు పంపి, ఆ లింకుల ద్వారా సైబర్ మోసాలకు పాల్పడినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ కేసు దర్యాప్తులో భాగంగా అచ్చంపేటలో బిహార్ పోలీసుల చర్యలు కొనసాగుతున్నాయి.

# గొల్లపాలెం--కుయ్యేరు రహదారికి మహర్దశ

## మంత్రి వాసంశెట్టి సుభాష్ -రూ.37.65 కోట్లతో శరవేగంగా సాగుతున్న 13 కి.మీ రోడ్డు నిర్మాణ పనులు

## రామచంద్రపురం నియోజకవర్గాన్ని 'సువర్ణ రామచంద్రపురం'గా తీర్చిదిద్దుతామన్న మంత్రి





**కాజులూరు, సిటిజన్ టైమ్స్, ఆగష్టు 24:**

దశాబ్దాల నిరీక్షణకు తెరదించుతూ కాజులూరు మండలంలోని గొల్లపాలెం--కుయ్యేరు రహదారి పనులను కూటమి ప్రభుత్వం శరవేగంగా చేపట్టింది. రూ.37.65 కోట్ల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న సుమారు 13 కిలోమీటర్ల మేర రోడ్డు నిర్మాణ పనులను రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ సోమవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ, నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేయాలని ఆర్అండ్బీ అధికారులను ఆదేశించారు. ఇప్పటివరకు రూ.19.25 కోట్ల మేర పనులు పూర్తయ్యాయని, మిగిలిన భాగాన్ని త్వరితగతిన పూర్తి చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రహదారులు గుంతలమయంగా మారి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు అసత్య ప్రచారాలు చేస్తున్నాయని మండిపడ్డారు. అంతర్జాతీయ పరిస్థితుల వల్ల ముడిసరుకుల కొరతతో పనుల్లో స్వల్ప ఆలస్యం జరిగినా, ప్రస్తుతం వేగవంతం చేశామని తెలిపారు. రామచంద్రపురం నియోజకవర్గాన్ని రానున్న రోజుల్లో 'సువర్ణ రామచంద్రపురం'గా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. మండల సమగ్ర అభివృద్ధికి అదనంగా మరో రూ.16 కోట్లు మంజూరయ్యాయని, గొల్లపాలెం చెరువు అభివృద్ధికి సీఎస్ఆర్ నిధుల నుంచి రూ.2 కోట్లు వెచ్చించనున్నట్లు మంత్రి తెలిపారు. అలాగే చోడవరంలో గత నాలుగు దశాబ్దాలుగా ఉన్న కబేళా సమస్యకు శాశ్వత పరిష్కారం చూపి, నిర్వాహకులకు ప్రత్యామ్నాయ ఉపాధి కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ పరిశీలన కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, ఆర్అండ్బీ అధికారులు పాల్గొన్నారు.

# గుర్రంకొండలో రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్




**ఉమ్మడి చిత్తూరు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 24(సిటిజన్ టైమ్స్):**

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో, అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఐ పి ఎస్ ఎస్డీపీవో కృష్ణమోహన్ మరియు వాయల్పాడు సీఐ రాఘవ రెడ్డి వారి ఆదేశాల మేరకు ఈ రోజు గుర్రంకొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లు, అనుమానితులు మరియు సమస్యాత్మక వ్యక్తులకు కౌన్సెలింగ్ నిర్వహించారు . ఈ సందర్భంగా వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ నేరాలకు, చట్టవిరుద్ధమైన మరియు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడవద్దని కఠినంగా హెచ్చరించామని,రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలిగించకుండా, చట్టాన్ని గౌరవిస్తూ ప్రశాంత వాతావరణం నెలకొల్పేందుకు సహకరించాలని సూచించామని,అలాగే వారి మంచి ప్రవర్తన కోసం చట్ట ప్రకారం బైండ్ఓవర్ చేయడం జరిగిందిని,ఎవరైనా ఎన్నికల సమయంలో శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా వ్యవహరించినా, నేరాలకు లేదా చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడినా వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించినట్లు గుర్రంకొండ ఎస్ఐ రవీంద్ర బాబు తెలిపారు.

# డిజిపి హోమ్ మంత్రి స్పందించాలి- బిజెపి

**అమలాపురం సిటిజన్ టైమ్స్ ఆగస్టు 24**

రాష్ట్ర భారతీయ జనతా పార్టీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా భాజపా అధ్యక్షులు అడబాల సత్యనారాయణ ఆదేశాల మేరకు సాదిక్ ఖాన్ లవ్ జిహాదీ కారణంగా ఆత్మహత్య చేసుకున్న ఏఈ నూకరాజు కుటుంబం నకు న్యాయం చేయాలని, ఈ కేసులో వంచన, మోసం, దోపిడి హత్య, లవ్ జిహాదీ, ఉగ్రవాదం ఉన్నదని, సాదిక్ ఖాన్ ని కఠినంగా శిక్షించాలని, రాష్ట్ర డిజిపి, హోం మంత్రి ఈ సంఘటనపై స్పందించాలని భారతీయ జనతా పార్టీ అమలాపురం రూరల్ మండలం తరపున అమలాపురం తాలూకా పోలీస్ స్టేషన్, సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఏ. చైతన్య కుమార్ కు వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ వినతి పత్రం అందజేసిన వారిలో అమలాపురం రూరల్ మండలం అధ్యక్షులు బొంతు శివాజీ, మండల ఉపాధ్యక్షులు నల్ల వెంకట గోపాలకృష్ణ, మండల ఉపాధ్యక్షురాలు విప్పర్తి ఈశ్వరి దేవి, మండల ప్రధాన కార్యదర్శి ఉగ్రింక రాజేష్, మండల ప్రధాన కార్యదర్శి వాసంశెట్టి శ్రీనివాసరావు,వివిజీ రాంజీ మండల కన్వీనర్ ఈరి కోటేశ్వర వరప్రసాద్, మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు దాసరి రామేశ్వరి, మహిళా మోర్చా మండల ప్రధాన కార్యదర్శి అండ్ ప్రధాన కార్యదర్శి కుసుమ పల్లవి, రంకిరెడ్డి సత్తిబాబు, చిక్కాల వెంకన్నబాబు తదితరులు వినతి పత్రం అందజేయడం జరిగింది..



# వెన్నుపోటు పార్టీ వంచన పై బీసీ గర్జన

## బీసీలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

## బీసీ గర్జనలో పాల్గొన్న బీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వరప్రసాద్

**పులివెందుల అర్బన్ ఆగస్టు 24 (సిటీజన్ టేమ్స్)**

బీసీలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, వెన్నుపోటు పార్టీ వంచన పై అమరావతిలో బీసీ గర్జన కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ మాజీ చైర్మన్, రాష్ట్ర బీసీ ఉపాధ్యక్షుడువరప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన సమావేశంలో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు బీసీలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలన్నారు. 50 సంవత్సరాలకే ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు పెన్షన్ అందజేస్తామని చెప్పి ఇంతవరకు ఇవ్వకపోవడం దారుణం అన్నారు. బీసీ భవనాలు కమ్యూనిటీ హాళ్ళు వెంటనే నిర్మించలన్నారు. మోసపూరిత మాటలు చెప్పి బీసీలను మోసం చేయడం సరికాదన్నారు. స్థానిక సంస్థ ఎన్నికల్లో బీసీలకు 34శాతం రిజర్వేషన్ కల్పిస్తానని జీ ఓ 105 ఇవ్వడం జరిగిందని వెంటనే అమలు చేయాలన్నారు. కూటమి ప్రభుత్వం బీసీల ప్రభుత్వమని చెప్పుకోవడమే తప్ప ఇంతవరకు బీసీలకు న్యాయం చేసిన దాఖలాలే లేవన్నారు. 105 జీవోపకారం 34 శాతం చేస్తే సుప్రీంకోర్టు గైడ్లైన్స్ ప్రకారం ఇవ్వడం జరగదన్నారు .ఇది బి సి లను మోసం చేయడమే . వైకాపా ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్



జగన్మోహన్ రెడ్డి బీసీలకు 34 శాతం రిజర్వేషన్ కల్పిస్తే, అప్పుడు కోర్టుకు పోయి ఆపింది మీ పార్టీ అనుచరులు కాదా అన్నారు. ఐనా కూడా జగన్ మాట ఇచ్చిన ప్రకారం ఓ సి ల స్థానం లో బి సి లకు స్థానం కల్పించడం కల్పించి 34 శాతం రిజర్వేషన్లు కల్పించి బి సి ల మీద ఉన్న ప్రేమను చిత్త శుద్ధి తో నిరూపించు కున్నారు అలాగే మీరు కూడా బి సి లకు 34 శాతం ఇచ్చి మాట నిలుపుకోవాలన్నారు. ఎన్నికలకు ముందు కూటమి ప్రభుత్వం బీసీలకు ఇచ్చిన హామీలను అన్నిటిని వెంటనే నెరవేర్చాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ట్రాఫిక్‌కు అంతరాయం కలిగితే చర్యలు

## బద్వేలు అర్బన్ సీఐ రామకృష్ణ



**బద్వేలు, సిటిజన్ టైమ్స్: ఆగష్టు 24**

బద్వేల్ మున్సిపాలిటీ లోని సిద్ధవటం ప్రధాన రోడ్డులో ప్రతిరోజు ట్రాఫిక్ ఎక్కువగా ఉంటుంది. అదే రోడ్డులో చికెన్, మటన్ షాపులు ఉండడంతో చికెన్ మటన్ కోసం వచ్చిన కస్టమర్ల బైకులు, ఇతర వాహనాలు రోడ్డుకు అడ్డంగా పెట్టడంతో ట్రాఫిక్ తీవ్ర అంతరాయం కలుగుతుంది ఈ నేపథ్యంలో సోమవారం బద్వేలు అర్బన్ సీఐ రామకృష్ణ ఆధ్వర్యంలో బద్వేలు టౌన్‌లోని నాలుగు రోడ్ల సర్కిల్ నుండి ఆర్టీసీ బస్టాండ్ వరకు ఉన్న చికెన్ షాప్ యజమానులను పిలిపించి కౌన్సెలింగ్ ఇవ్వడం జరిగింది. చికెన్ షాపుల ముందు కస్టమర్లు తమ బైక్‌లు మరియు ఆటోలను రోడ్డుపై నిలపడం వల్ల ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడి ట్రాఫిక్ జామ్ అవుతున్న విషయాన్ని వారి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ఇకపై షాపుల ముందు వాహనాలను రోడ్డుపై నిలపకుండా, ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించడం జరిగింది. ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తూ న్యూసెన్స్‌కు పాల్పడుతున్న వారిపై న్యూసెన్స్ కేసులు నమోదు చేయడం జరిగింది అని అన్నారు.

**పబ్లిక్ టాక్:**

సిద్ధవటం రోడ్డు లోని చికెన్ షాపుల వల్ల ట్రాఫిక్ తీవ్ర అంతరాయం కలగడమే కాకుండా, వీధి కుక్కలు కూడా ఎక్కువగా ఉండడంతో అనుకోకుండా ద్విచక్ర వాహనాలకు అడ్డంగా వచ్చి ప్రమాదాలు జరిగిన సంఘటనలు కూడా ఎక్కువగా జరిగాయని బద్వేలు పట్టణ ప్రజలు అంటున్నారు. దీనికి తోడు బద్వేలు పట్టణ నన్ని నడిబొడ్డులో రోడ్డు ప్రక్కనే చికెన్ షాపులు ఉండడంతో దుర్వాసన కూడా రావడంతో పాదచారులు వాహనదారులు దుర్గంధం భరించలేకుండా ఉంటున్నామని ఈ చికెన్ షాపులను సిద్ధవటం రోడ్డు లోని మార్కెట్ యార్డులోకి తరలిస్తే సౌకర్యంగా ఉంటుందని అంటున్నారు అధికారులు గమనించి తగు చర్యలు తీసుకోవాలని అంటున్నారు.

# ఆగస్టు 25న జిల్లావ్యాప్తంగా భారీ వన మహోత్సవం

## ప్రతి గ్రామ పంచాయతీలో మొక్కలు నాటాలి

**సిటిజన్ టైమ్స్ నాగర్ కర్నూల్ ఆగస్టు 24**

ఆగస్టు 25న జిల్లావ్యాప్తంగా భారీ వన మహోత్సవం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ తెలిపారు. ప్రతి గ్రామ పంచాయతీలో పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని అధికారులను ఆదేశించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజల భాగస్వామ్యంతో కార్యక్రమాలు నిర్వహించాలని, అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో వన మహోత్సవం నిర్వహించాలని సూచించారు. ప్రభుత్వ స్థలాలు, పాఠశాలలు, కార్యాలయాల వద్ద, రహదారుల వెంట, అనువైన ప్రదేశాల్లో విస్తృతంగా మొక్కలు నాటాలని ఆదేశించారు. మొక్కలు నాటడమే కాదు, వాటి సంరక్షణకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని, నాటిన మొక్కలకు నీటి వసతి, రక్షణ చర్యలు కల్పించాలని తెలిపారు. మండల, నియోజకవర్గ స్థాయిల్లోనూ భారీగా కార్యక్రమాలు చేపట్టాలని, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని సూచించారు. విద్యార్థులు, యువత, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలను భాగస్వాములను చేయాలని, వ్యవసాయం, విద్య, వైద్యం, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలు క్షేత్రస్థాయిలో కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. ప్రతి శాఖకు నిర్దేశించిన ప్రాంతాల్లో మొక్కలు నాటేలా కార్యాచరణ రూపొందించాలని, కార్యక్రమాల వివరాలు, ఫొటోలను జిల్లా స్థాయికి పంపాలని తెలిపారు. పెరుగుతున్న కాలుష్యం, వాతావరణ మార్పుల నేపథ్యంలో పచ్చదనం పెంపు అందరి బాధ్యతని, వన మహోత్సవాన్ని ఒకరోజు కార్యక్రమంగా కాకుండా నిరంతర ప్రక్రియగా కొనసాగించాలని కలెక్టర్ పేర్కొన్నారు. మొక్కలు భవిష్యత్‌లో వృక్షాలుగా ఎదిగేలా నిరంతర పర్యవేక్షణ చేయాలని, వన మహోత్సవాన్ని సమష్టి కృషితో విజయవంతం చేసి జిల్లాను మరింత పచ్చగా తీర్చిదిద్దాలని కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ పిలుపునిచ్చారు.



# ప్రతి కుటుంబం వ్యక్తిగత శుభ్రత, పరిసరాల శుభ్రత పాటించాలి

## సబ్ యూనిట్ అధికారి ఇండ్ల సుబ్బరాయుడు



**బద్వేలు, సిటిజన్ టైమ్స్, ఆగస్టు 24:**

ప్రతి కుటుంబం వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాలను శుభ్రంగా పెట్టుకుంటే ఎటువంటి జబ్బులు రాకుండా ఆరోగ్యంగా ఉంటారని సబ్ యూనిట్ అధికారి ఇండ్ల సుబ్బరాయుడు పేర్కొన్నారు సోమవారం మాధవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ శ్రీవిద్య ఆధ్వర్యంలో సబ్ యూనిట్ ఆఫీసర్ ఇండ్ల సుబ్బరాయుడు ఉప్పరపల్లి సచివాలయ పరిధిలోగల వన్, టూ, త్రీ, వర్డ్స్ నందు కీటక జనిత వ్యాధుల గురించి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. ప్రతి సోమవారం దోమలు నిలువ ఉన్న ప్రదేశాలను గుర్తించి ఏపీ ఏఎన్ఎం ఆప్ ద్వారా వెక్టర్ కంట్రోల్ హైజిన్ నందు ఇష్యూను రేస్ చేయాలని తెలియజేయడం జరిగింది.ప్రతి ఒక్క కుటుంబము వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత పాటించాలని తెలియజేయడం జరిగింది. మెల్ సూపర్వైజర్ డి రమణయ్య మాట్లాడుతూ ప్రతి ఒక్క కుటుంబం మరియు ప్రతి ఒక్క వ్యక్తి దోమతెరలో నిద్రించాలని తెలియజేశారు.ఫిమేల్ సూపర్వైజర్ జి జ్యోతికల గారు హ్యాండ్ వాషింగ్ గురించి గ్రామ ప్రజలకు తెలియజేయడం జరిగింది. మేల్ హెల్త్ అసిస్టెంట్ ఎం యానాదయ్య గారు కీటక జనిత వ్యాధుల గురించి తగు జాగ్రత్తలు సలహాలు ఇవ్వడం జరిగింది ఫిమేల్ హెల్త్ అసిస్టెంట్ జి యశోద ప్రతి శుక్రవారం డ్రైడే ఫ్రైడే తప్పకుండా గ్రామ ప్రజలు పాటించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్త గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వాహనదారులకు నరకయాతన!

## పేరుకే జాతీయ రహదారి.. ప్రయాణం మాత్రం నరకప్రాయం!



**రామచంద్రాపురం: (సిటిజన్ టైమ్స్): ఆగస్టు: 24:**

ఎన్టీఆర్ జిల్లా, ఏ కొండూరు మండలం, రామచంద్రాపురం ఎన్ హెచ్ ఏ ఐ-30పై మోకాలి లోతు గోతులు.భయాందోళనలో వాహనదారులు. కొద్దిపాటి వర్షానికే గోతుల్లో నీరు చేరడంతో ప్రమాదకరంగా మారిన రహదారి. రూ.33 లక్షలతో మరమ్మతులు చేసినా.. నెలలు గడవకముందే మళ్లీ అదే పరిస్థితి. తూతూమంత్రంగా చేపట్టిన మరమ్మతులతో సమస్యకు దొరకని శాశ్వత పరిష్కారం. కోర్టు కేసుల కారణంగా కొన్నేళ్లుగా నిలిచిపోయిన రహదారి విస్తరణ పనులు. రామచంద్రపురంలో సుమారు కిలోమీటరు మేర నిలిచిపోయిన రహదారి పనులు..నిధులు మంజూరయ్యాయని.. సమస్య పరిష్కరిస్తామని నేతల హామీలు హామీలు అమలు కాక.. గోతుల్లోనే సాగుతున్న ప్రజల ప్రయాణం.గోతుల్లో దిగబడుతున్న కార్లు, ఆటోలు.. తరచూ దెబ్బతింటున్న వాహనాలు. వాహనాల మరమ్మతులకు అదనపు ఖర్చులు.. ఆర్థికంగా నష్టపోతున్నవాహనదారులు.రాత్రివేళల్లో మరింత ప్రమాదకరంగా మారుతున్న రామచంద్రపురం రహదారి. హైవే నిర్వహణపై ఎన్ హెచ్ ఎ ఐఅధికారుల నిర్లక్ష్యంపై ప్రజల ఆగ్రహం. చిన్నచిన్న మరమ్మతులు కాదు.. శాశ్వత పరిష్కారం కావాలంటున్న స్థానికులు.ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని వెంటనే స్పందించాలని ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, ఎన్ హెచ్ ఎ ఐఅధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రజల విజ్ఞప్తి చేస్తున్నారు.

# సహకార సంఘాలు నిరంతరం రైతుసేవలో నిమగ్నం కావాలి



**తాడేపల్లిగూడెం:(సిటిజన్ టైమ్స్): ఆగస్టు 24**

వ్యవసాయ సహకార సంఘాలు నిరంతరం రైతుల సేవలో నిమగ్నం కావాలని శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు.స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో సోమవారం జిల్లా వ్యవసాయ సహకార సంఘాల అధికారులు, గ్రామీణ సహకార సంఘాల అధ్యక్ష,కార్యదర్శుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సహకార సంఘాలు రైతులకు మరింత మేలు చేసే విధంగా పనిచేయాలని సూచించారు. రైతుల సాగు భూములకు పంటల బీమా తప్పనిసరిగా చేయించేలా చర్యలు తీసుకోవాలని, రైతులకు ప్రభుత్వ పథకాల ద్వారా గరిష్ఠ ప్రయోజనం అందేలా చూడాలని ఆదేశించారు. కామన్ గుడ్ ఫండ్ నిధులను గ్రామాల అభివృద్ధికి సద్వినియోగం చేస్తూ, ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి కార్యక్రమాల్లో సహకార సంస్థలు భాగస్వాములు కావాలని సూచించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల సారథ్యంలో కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమానికి పెద్దపీట వేసిందని, భారీ నిధులు కేటాయించి వ్యవసాయానికి అండదండలందించటమే లక్ష్యంగా పనిచేస్తుందని అన్నారు.ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా సహకార సంఘాలు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ముగింపు మండల సర్వసభ్య సమావేశం

## జనసేన ఎంపీటీసీ- ఎమ్మెల్యే గిడ్డి వాగ్వాదం







**అయినవిల్లి సిటిజన్ టైమ్స్ ఆగస్టు 24**

మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ మట్టపర్తి నాగ విజయలక్ష్మి పండు అధ్యక్షతన ముగింపు సమావేశం నిర్వహించారు. ఎంపీటీసీలకు సెప్టెంబర్ 23వ తేదీ,జడ్పిటిసి లకు సెప్టెంబర్ 25 వ తేదీ తో వారి పదవీకాలం ముగుస్తుందని ఎంపీడీవో జి.సరోవర రావు తెలిపారు. ఈ సందర్భంగా అధికారులు ఎంపీటీసీ సభ్యులు మాట్లాడుతూ వారి మనోభావాలను తెలియజేశారు.అయితే వీరవల్లిపాలెం జనసేన ఎంపీటీసీ( వైస్ ఎంపీపీ)- స్థానిక పి గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ మధ్య వాగ్వాదం జరిగింది. వీరవెల్లిపాలెం ఎంపీటీసీ సభ్యులు అడపా నాగభూషణం మాట్లాడుతూ తమ గ్రామంలో అంగన్వాడీ బిల్డింగ్ ప్రారంభోత్సవంలో ప్రోటోకాల్ పాటించలేదని, 2015 సంవత్సరం లో 6 లక్షల 24 వేల రూపాయలకు ప్రభుత్వానికి అమ్మేసిన స్థలంలో అంగన్వాడి నిర్మిస్తే స్థలదాత పేరు వేయించుకున్నారని, సైట్ నెంబర్ 80 గా పంచాయతీ తీర్మానం చేసి ఎంపీటీసీ నిధులనుండి రెండు లక్షల 50 వేలు ఖర్చు చేయగా సర్పంచి సలాది బుచ్చిరాజు బిల్డింగ్ కి రంగులు వేయించారని, సర్పంచ్ హయాం లో రెండుసార్లు బిల్డింగ్ ప్రారంభోత్సవం డేట్ ఫిక్స్ చేసినప్పటికీ, ఎమ్మెల్యే రాలేదని, వైయస్సార్సీపి గ్రామాలలో అధిక నిధులు ఇచ్చి, జనసేన బలంగా ఉన్న గ్రామాలలో నిధులు తక్కువ ఇచ్చారని , అధికారులు, కొందరు వైసిపి కార్యకర్తలు ఎమ్మెల్యేని తప్పుదోవ పట్టిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్థలదాత పేరు బిల్డింగ్ పై వేస్తే ఏమైందని ఘాటుగా మాట్లాడటంతో ఎంపీటీసీ అడపా నాగభూషణం స్పందించి గ్రామంలో పరిస్థితి తనకు తెలుసునని, జనసేన పార్టీ అత్యధిక మెజార్టీ ఇచ్చిందని, తనను ప్రతిపక్ష సభ్యుడిగా ఎమ్మెల్యే మాట్లాడటం సరికాదని ఆందోళన వ్యక్తం చేశారు. తొలుత అధికారులు ఎంపీటీసీ సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు తెలియజేశారు. వ్యవసాయ అధికారి శోభ మాట్లాడుతూ ఈ క్రాప్ బుకింగ్ తప్పనిసరిగా చేయించుకోవాలని, గతంలో ఈ క్రాప్ కి ,ప్రస్తుత ఈక్రాప్ కి తేడా ఉందని,ఈ క్రాప్ చేయించుకున్న వారికి ఎరువులు లభ్యమవుతాయని అన్నారు. రైతు సేవ కేంద్రాల ద్వారా ఈక్రాప్, ఇన్సూరెన్స్ తప్పనిసరిగా చేయించుకుని ప్రభుత్వ సేవలు ఉపయోగించుకోవాలని సూచించారు.ఎంపీడీవో సరోవర్ మాట్లాడుతూ మండలంలో ఫ్లెక్సీ ల రగడ ఎక్కువగా ఉందని, దీనివల్ల వర్గ వైశ్యమ్యాలు జరిగి, లా అండ్ ఆర్డర్ సమస్యగా ఉందని అన్నారు. రాబోయే ఎన్నికల నాటికి ఎక్కడా ఫ్లెక్సీలు ఉండరాదని, ఎమ్మెల్యే సమక్షంలో చెప్పడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా ఎస్సై జ్యోతి మాట్లాడుతూ త్వరలోనే ఫ్లెక్సీలు తొలగించడం జరుగుతుందని, అందరూ సహకరించాలని ఆమె కోరారు. ఈ సమావేశంలో జడ్పిటిసి గన్నవరపు శ్రీనివాసరావు, డిప్యూటీ ఎంపీడీవో వాణి బెహరా,విద్యాశాఖ,ఎలక్ట్రికల్, ఐసిడిఎస్, ఆర్డబ్ల్యూఎస్, రెవెన్యూ తదితర శాఖల అధికారులు మండలంలో జరుగుతున్న తీరుపై ఎంపిటిసి సభ్యులకు వివరించారు.ఈ సందర్భంగా ఆర్డబ్ల్యూఎస్ అధికారి జట్టి కళ్యాణ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే కృషి తో నిధులలో కదలిక వచ్చిందని, నేదునూరు నుండి 6 గ్రామాలకు వాటర్ గ్రిడ్ పనులు జరుగుతున్నాయని ఆయన వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తో ఎంపీటీసీ సభ్యులు రెండున్నర సంవత్సరాలుగా సంతోషంగా గడిపారని సమావేశం ముగించారు.

# స్థానిక ఎన్నికల నకిలీ షెడ్యూల్‌ను నమ్మవద్దు

### ఎస్ఈసీ అనీల్‌చంద్ర పునేఠా



**అమరావతి, సిటిజన్ టైమ్స్, ఆగస్టు 24:**

రాష్ట్రంలో గ్రామీణ, పట్టణ స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతున్న షెడ్యూల్ పూర్తిగా నకిలీదని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ (ఎస్ఈసీ) అనీల్‌చంద్ర పునేఠా స్పష్టం చేశారు. అధికారిక ప్రభుత్వ గుర్తులను సైతం దుర్వినియోగం చేస్తూ కొందరు ఉద్దేశపూర్వకంగా తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేస్తున్నారని, అలాంటి వార్తలను ప్రజలు ఎట్టిపరిస్థితుల్లోనూ నమ్మవద్దని ఆయన ఒక ప్రకటనలో హెచ్చరించారు. ధ్రువీకరణ లేని ఇలాంటి వదంతులను ఇతరులకు ఫార్వార్డ్ చేయవద్దని, ఉద్దేశపూర్వకంగా గందరగోళం సృష్టించే వారిపై సైబర్ చట్టాల కింద కఠిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ స్పష్టం చేశారు. ఎన్నికలకు సంబంధించిన ఏదైనా అధికారిక సమాచారాన్ని కమిషన్ నేరుగా పత్రికా ప్రకటనలు లేదా మీడియా సమావేశాల ద్వారా మాత్రమే ప్రజల ముందుకు తీసుకొస్తుందని తెలిపారు. మరోవైపు, రాష్ట్రంలో ఎన్నికల నిర్వహణకు అధికార యంత్రాంగం కసరత్తు పూర్తి చేస్తోంది. డివిజన్లు, వార్డుల పునర్విభజనపై కోర్టు కేసులు పరిష్కారమైతే 87 పుర, నగరపాలికలతో పాటు 13,341 గ్రామ పంచాయతీల్లో ఎన్నికల ప్రక్రియను వెంటనే ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్నట్లు పురపాలక, పంచాయతీరాజ్ శాఖలు ఎస్ఈసీకి నివేదికలు సమర్పించాయి. అధికారిక ప్రకటన వెలువడే వరకు కేవలం ధ్రువీకరించిన సమాచారంపైనే ఆధారపడాలని ఎస్ఈసీ పునేఠా ప్రజలకు సూచించారు.

# రెండేళ్ల నమ్మకం సంక్షేమం అభివృద్ధి ప్రచారం



**సఖినేటిపల్లి సిటిజన్ టైమ్స్ ఆగస్టు 24**

అంతర్వేది కర్ర గ్రామంలో రెండేళ్ల నమ్మకం సంక్షేమం అభివృద్ధి డోర్ టు డోర్ కార్యక్రమంలో యూనిటీ ఇన్చార్జ్ పోతురాజు కృష్ణ పాల్గొని సంక్షేమ పథకాలు అభివృద్ధి గురించి ప్రజలకి వివరించారు.ఈ కార్యక్రమంలో చెల్లి పోయిన వెంకట రమణ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి కారుమూరికి 14 రోజుల రిమాండ్..

### చంచల్‌గూడ జైలుకు తరలింపు




**హైదరాబాద్, సిటిజన్ టైమ్స్, ఆగస్టు 24:**

గత ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మద్యం పాలసీ అక్రమాల కేసులో అరెస్టయిన మాజీ మంత్రి, వైకాపా నేత కారుమూరి నాగేశ్వరరావుకు నాంపల్లి కోర్టు 14 రోజుల జ్యుడిషియల్ రిమాండ్ విధించింది. మద్యం రవాణాలో జరిగిన అవకతవకలపై విచారణ జరిపిన ఈడీ అధికారులు, ఆదివారం రాత్రి వైద్య పరీక్షల అనంతరం ఆయనను అదుపులోకి తీసుకున్నారు. సోమవారం ఉదయం నాంపల్లి న్యాయస్థానంలో హాజరుపరచగా, ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయమూర్తి రిమాండ్ ఉత్తర్వులు జారీ చేశారు. కోర్టు ఆదేశాల మేరకు భద్రతా సిబ్బంది ఆయన్ను హైదరాబాద్‌లోని చంచల్‌గూడ సెంట్రల్ జైలుకు తరలించారు. ఈ కేసులో ఆయన రిమాండ్ కావడం దర్యాప్తులో కీలక పరిణామంగా మారింది.

# రామచంద్రపురం అభివృద్ధికి సమగ్ర ప్రణాళిక





**రామచంద్రపురం, సిటిజన్ టైమ్స్**

రామచంద్రపురం పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి సుందరంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తెలిపారు. సోమవారం డాక్టర్ చెలికాని రామారావు మున్సిపల్ కౌన్సిల్ హాల్లో పట్టణాభివృద్ధిపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో మంత్రి పాల్గొన్నారు. గత రెండేళ్లలో పట్టణ అభివృద్ధికి సుమారు రూ.50 కోట్లతో పలు పనులు చేపట్టామని మంత్రి తెలిపారు. త్వరలో సుమారు రూ.14 కోట్ల హెచ్‌ఏఎం నిధులు మంజూరయ్యే అవకాశం ఉందని, వాటిని ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కోసం వినియోగించేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నామని చెప్పారు. అభివృద్ధిపై విష ప్రచారం చేయవద్దని వైసీపీ నేతలకు సూచించారు. ప్రతి వార్డులోని సమస్యలను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులు చేపడతామని మంత్రి పేర్కొన్నారు. ప్రస్తుతం రూ.4 కోట్లతో మూడు గ్రీన్ పార్కుల నిర్మాణం జరుగుతోందని తెలిపారు. సెంట్రల్ డివైడర్లు, పార్కులు, బోటు క్లబ్, వాకింగ్ ట్రాక్, చెరువు ఆధునికీకరణ తదితర పనులు పురోగతిలో ఉన్నాయని వివరించారు. చోడవరం పశు కబేళా మూసివేతకు చర్యలు తీసుకున్న మంత్రి సుభాష్‌కు పట్టణ ప్రముఖులు, నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజారోగ్యం, పర్యావరణ పరిరక్షణకు మంత్రి తీసుకున్న చర్యలను వారు అభినందించారు. హెచ్‌ఏఎం నిధులకు సంబంధించి సెప్టెంబర్ 15లోగా ప్రతిపాదనలు పంపాల్సి ఉందని మున్సిపల్ కమిషనర్ కె.వి.ఆర్. రాజు తెలిపారు. ప్రతి వార్డులోని ప్రధాన సమస్యలు, మౌలిక వసతుల అవసరాలపై నివేదిక సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపుతామని చెప్పారు. పట్టణ అభివృద్ధికి రాజకీయ విభేదాలకు అతీతంగా అందరూ ఐక్యంగా సహకరించాలని కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం పిలుపునిచ్చారు. మంత్రి సుభాష్ చొరవతో పట్టణం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. సమీక్ష సమావేశంలో ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, జనసేన ఇన్‌చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, టీడీపీ పట్టణ అధ్యక్షులు ఉండవెల్లి శివ, జనసేన పట్టణ అధ్యక్షులు గొల్లపల్లి కృష్ణ, మున్సిపల్ అధికారులు, కూటమి నాయకులు, వార్డు ఇన్‌చార్జిలు, మాజీ కౌన్సిలర్లు, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

# కొత్త గృహాలు, కొత్త పింఛన్లు



**కర్నూలు: (సిటిజన్ టై మ్స్): ఆగస్టు: 24:**

అర్హులైన ప్రజలకు కొత్త గృహాలు, కొత్త పింఛన్లు త్వరలో అందిస్తామని మంత్రి నిమ్మల రామానాయుడు ప్రకటించారు. దీనికి ఏర్పాట్లు జరుగుతున్నాయని కర్నూలులో తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు 100% విజయం సాధించాలని ఆయన ఆకాంక్షించారు. తమ ప్రభుత్వం బీసీల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. మరోసారి డీఎస్సీ ద్వారా టీచర్ ఉద్యోగాలు భర్తీ చేయనున్నామని పేర్కొన్నారు.

# పొదిలిలో ఘనంగా విగ్నేష్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

**పొదిలి, (సిటిజన్ టై మ్స్): ఆగస్టు: 24:**

పొదిలిలో ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి తనయుడు కందుల విగ్నేష్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. విగ్నేష్ రెడ్డి బర్తడే వేడుకలను తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఎంతో అట్టహాసంగా నిర్వహించారు. విగ్నేష్ రెడ్డి కూడా సోమవారం నాడు పొదిలికి విచ్చేసి పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి తన పుట్టినరోజు వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జి వరికుంట్ల అనిల్ కుమార్ స్వగృహంలో ఏర్పాటు చేసిన బర్తడే కేక్ ను విగ్నేష్ రెడ్డి కట్ చేసి, అందరినీ ఎంతో ఆహ్లాద పరిచారు. అలాగే పెద్దల ఆశీస్సులను ఆయన తీసుకున్నారు.

# చందానగర్‌లో నిర్మాణ సామగ్రి చోరీ ముఠా అరెస్టు



**శేరిలింగంపల్లి, సిటీజన్ టైమ్స్, ఆగస్టు 24**

నిర్మాణ రంగానికి చెందిన సామగ్రిని టార్గెట్ చేస్తూ వరుస చోరీలకు పాల్పడుతున్న ఐదుగురు సభ్యుల ముఠాను చందానగర్ పోలీసులు అరెస్టు చేశారు. ఆర్.సి.పురం ఏసీపీ సి.హెచ్.వై. శ్రీనివాస్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం... నల్లగండ్లలోని వెర్టెక్స్ వేగా నిర్మాణ ప్రాంగణంలో మివాన్ అల్యూమినియం బోర్డులు, షీట్లను దొంగిలించిన ఘటనపై దర్యాప్తు చేపట్టిన పోలీసులు సాంకేతిక ఆధారాలతో ఆనంద్ (21), అనిల్ (26), బాలాజీ (19), సుభాష్ (23), యోగేష్ (20)లను అదుపులోకి తీసుకున్నారు. విచారణలో నిందితులు మరో మూడు

## రూ.లక్ష నగదు స్వాధీనం

చోరీల్లోనూ భాగస్వామ్యం ఉన్నట్లు ఒప్పుకున్నారు. దొంగిలించిన సామగ్రిని కొనుగోలు చేసిన స్క్రాప్ వ్యాపారి బదరాణి రత్నాకర్ (34)ను కూడా అరెస్ట్ చేసి అతడి వద్ద నుంచి రూ. 1 లక్ష నగదు, చోరీకి ఉపయోగించిన ట్రాలీ ఆటో, హెచ్ఎఫ్ డీలక్స్ బైక్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో పరారీలో ఉన్న రాజు, విజయ్, చరణప్పలతో పాటు మరొకరి కోసం ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. నిర్మాణ ప్రాంగణాల్లో సీసీ కెమెరాలు పటిష్ఠమైన భద్రత ఏర్పాటు చేసుకోవాలని పోలీసులు సూచించారు. కేసును ఛేదించిన చందానగర్ పోలీసు సిబ్బందిని ఉన్నతాధికారులు అభినందించారు.



# సాదిక్ ఖాన్ పై కఠిన చర్యలు తీసుకోవాలి

**పొదిలి, (సిటిజన్ టై మ్స్): ఆగస్టు: 24:**

లవ్ జిహాదీ సాదిక్ ఖాన్ పై కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని భారతీయ జనతా పార్టీ నాయకులు ఫిర్యాదు చేశారు. సోమవారం నాడు మండల బిజెపి అధ్యక్షులు దోర్నాల రమణారెడ్డి ఆధ్వర్యంలో నాయకులు పోలీస్ స్టేషన్లో ఈ మేరకు ఫిర్యాదు చేశారు. పలు ఉగ్రవాద సంస్థల కార్యకలాపాలతో సంబంధాలు కలిగిన కాకినాడ రైఫిల్ ట్రైనర్ సాదిక్ ఖాన్ లవ్ జిహాదీ పేరిట చేసిన అకృత్యాల పట్ల వారు ఫిర్యాదు చేశారు అసిస్టెంట్ ఇంజనీర్ నూకరాజు కుటుంబం సాదిక్ ఖాన్ వేధింపుల వల్ల గోదావరి నదిలో దూకి ఆత్మహత్యకు పాల్పడిన విషయాన్ని వారు ఈ సందర్భంగా ఉద హరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పలువురు పాల్గొన్నారు.

# ఆంధ్ర కింగ్ తాలూకా అమ్మాయికి పెద్ద ఛాన్స్..!

మిస్టర్ బచ్చన్ సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయిన ముద్దుగుమ్మ భాగ్యశ్రీ బోర్సే. ఈ అమ్మడు మొదటి సినిమాతోనే దారుణమైన డిజాస్టర్‌ను చవిచూసినప్పటికీ తన అందంతో టాలీవుడ్‌లో ఆఫర్లు దక్కించుకుంది. రవితేజ మిస్టర్ బచ్చన్ ఫలితంతో సంబంధం లేకుండా ఈ అమ్మడు విజయ్ దేవరకొండ మూవీ 'కింగ్డమ్' లో నటించే అవకాశం దక్కించుకుంది. విజయ్ దేవరకొండ కి మంచి జోడీ అనిపించుకుంది. ఆ సినిమా సైతం డిజాస్టర్‌గా నిలిచింది. కింగ్డమ్ తర్వాత భాగ్యశ్రీ మళ్లీ తెలుగులో కనిపించే అవకాశం ఉందా అని చాలా మంది అనుమానం వ్యక్తం చేశారు. కానీ భాగ్యశ్రీ అందం ముందు ఆ ఫ్లాప్స్ నిలువలేక పోయాయి. రామ్ కి జోడీగా ఆంధ్ర కింగ్ తాలూకా సినిమాలో నటించే అవకాశం దక్కింది. ఆ సినిమాలోనూ అందంతో ఆకట్టుకుంది. అయితే సినిమా ఫలితం విషయంలోనూ భాగ్యశ్రీ కి కాస్త ఉపశమనం లభించినట్లు అయింది.

**రామ్ ఆంధ్ర కింగ్ తాలూకా మూవీ హీరోయిన్...**

ఆంధ్ర కింగ్ తాలూకా తర్వాత అఖిల్‌తో వచ్చిన 'లెనిన్' సినిమాతో భాగ్యశ్రీ మొదటి కమర్షియల్ హిట్‌ను దక్కించుకుంది. రెండు మూడు ఏళ్లుగా హిట్ కోసం ఎదురు చూస్తున్న ఈ అమ్మడికి లక్కీగా 2026లో ఆ హిట్ లభించింది. దాంతో వెంటనే టాలీవుడ్‌లో ఇబ్బడి ముబ్బడిగా సినిమా ఆఫర్లు వస్తాయని అంతా భావించారు. కానీ ఈ అమ్మడు టాలీవుడ్‌లో కంటే ముందు బాలీవుడ్‌లో సినిమా ఆఫర్‌ను దక్కించుకుంది. ప్రముఖ బాలీవుడ్ మీడియా సంస్థ ఈ విషయాన్ని తన కథనంలో పేర్కొనడం జరిగింది. భూషన్ కుమార్ నిర్మిస్తున్న భారీ చిత్రంలో భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా ఎంపిక అయిందని, ఆ సినిమాలో ఆదిత్య రాయ్ కపూర్ హీరోగా కనిపించబోతున్నట్లుగానూ ఆ కథనంలో పేర్కొన్నారు. ఆషికి 2, మలంగ్, లూడో చిత్రాల తర్వాత నిర్మాత భూషన్ కుమార్, ఆధిత్య రాయ్ కపూర్ జత కట్టడం ఇది ఐదో సారి. ఈ హిట్ కాంబోలో రాబోతున్న సినిమా కోసం భాగ్యశ్రీ ని హీరోయిన్‌గా ఎంపిక చేయడం విశేషం.



**ఆదిత్యరాయ్ కపూర్‌కి జోడీగా భాగ్య శ్రీ బోర్సే...**

ఈ సినిమాకు బాలీవుడ్ దర్శకుడు మిలాప్ మిలన్ జవేరి దర్శకత్వం వహించబోతున్నాడు. గత ఏడాది ఏక్ దీవానే కి దీవానియత్, మస్తీ 4, ఈ ఏడాది తేరా యార్ హూన్ మై సినిమాతో ప్రేక్షకులను అలరించిన దర్శకుడు మిలాప్ జవేరి దర్శకత్వంలో రూపొందబోతున్న మ్యూజికల్ అండ్ ఇంటెన్స్ వయెలెంట్ లవ్ స్టోరీ మూవీలో ఆదిత్యరాయ్ కపూర్, భాగ్యశ్రీ బోర్సే జంటగా కనిపించబోతున్నారు. ఈ మధ్య కాలంలో బాలీవుడ్‌లో మళ్లీ లవ్ స్టోరీలకు మంచి ఆధరణ లభిస్తోంది. మంచి కంటెంట్‌తో తీస్తే తప్పకుండా ఆధరిస్తారు అనే అభిప్రాయం ఉంది. అందుకే స్టార్ ప్రొడ్యూసర్స్ సైతం లవ్ స్టోరీల వెనుక పడుతున్నారు. అందులో భాగంగానే ఆదిత్యరాయ్ కపూర్, భాగ్యశ్రీ బోర్సేలతో నిర్మాత భూషన్ కుమార్ ఈ లవ్ అండ్ యాక్షన్ డ్రామా ప్లాన్ చేశాడు అంటూ బాలీవుడ్ వర్గాల వారు, మీడియా సర్కిల్స్ వారు మాట్లాడుకుంటున్నారు.

**రవితేజ మూవీ మిస్టర్ బచ్చన్‌తో ఎంట్రీ...**

మహారాష్ట్రాలోని ఛత్రపతి శంభాజీ నగర్‌లో జన్మించిన భాగ్యశ్రీ బోర్సే నైజీరియాలోని లాగోస్‌లో ఏడు ఏళ్లు విద్యను అభ్యసించింది. ఆ తర్వాత మోడలింగ్ పై ఆసక్తితో ముంబైలోని ఒక బిజినెస్ మేనేజ్‌మెంట్ స్కూల్‌లో జాయిన్ అయ్యి మోడలింగ్ పై శ్రద్ధ పెట్టింది. 2023లోనే యారియాన్ సినిమాతో భాగ్యశ్రీ ఇండస్ట్రీకి పరిచయం అయింది. కానీ ఆ సినిమా పెద్దగా భాగ్యశ్రీ కి గుర్తింపు తెచ్చి పెట్టలేదు. ఆ తర్వాత మరో హిందీ సినిమా అయిన చందు ఛాంపియన్‌లోనూ నటించింది. అయితే ఆ సినిమా సైతం భాగ్యశ్రీని హిందీలో హీరోయిన్‌గా నిలబెట్టడంలో సఫలం కాలేదు.బాలీవుడ్‌లో ఆఫర్ల కోసం ప్రయత్నాలు చేస్తూ, మోడలింగ్ చేస్తున్న సమయంలో భాగ్యశ్రీకి లక్కీగా రవితేజకు జోడీగా మిస్టర్ బచ్చన్ సినిమాలో నటించే అవకాశం దక్కింది. టాలీవుడ్‌లో 2024లో అడుగు పెట్టిన భాగ్యశ్రీ ఈ ఏడాది హిట్ కొట్టింది. టాలీవుడ్‌లో బిజీ అవుతుందని భావిస్తున్న సమయంలో హిందీలో ఆదిత్య రాయ్ కపూర్‌కి జోడీగా నటించే అవకాశం దక్కించుకుంది. ఈ బాలీవుడ్ మూవీతో హిట్ కొడితే భాగ్యశ్రీ తిరిగి టాలీవుడ్‌లో సినిమాలు చేస్తుందా లేదా అనే అనుమానాలు సైతం వ్యక్తం అవుతున్నాయి.





# జూరెల్ అద్భుత సెంచరీ.. 503/9 వద్ద భారత్ ఇన్నింగ్స్ డిక్లేర్డ్

- శ్రీలంకతో రెండో టెస్టులో శతకంతో మెరిసిన ధ్రువ్ జూరెల్
- 503/9 పరుగుల భారీ స్కోరు వద్ద తొలి ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసిన భారత్
- దేవదత్ పడిక్కల్ (117), జూరెల్ (115లి) సెంచరీలతో పటిష్ఠ స్థితి
- లంక బౌలర్లలో అసిత్ ఫెర్నాండోకు నాలుగు వికెట్లు
- రెండో రోజు ఆట ముగిసేలోపు బ్యాటింగ్ ప్రారంభించనున్న శ్రీలంక



కొలంబోలోని సింహాలీస్ స్పోర్ట్స్ క్లబ్ గ్రౌండ్‌లో శ్రీలంకతో జరుగుతున్న రెండో టెస్టులో భారత్ పట్టు బిగించింది. వికెట్ కీపర్ బ్యాటర్ ధ్రువ్ జూరెల్ (115 నాటౌట్) అద్భుత సెంచరీతో కదం తొక్కడంతో టీమిండియా తన తొలి ఇన్నింగ్స్‌ను 138 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 503 పరుగుల భారీ స్కోరు వద్ద డిక్లేర్ చేసింది. అంతకుముందు దేవదత్ పడిక్కల్ (117) కూడా శతకంతో రాణించడంతో లంక ముందు భారత్ భారీ ఆధిక్యాన్ని ఉంచేందుకు మార్గం సుగమం చేసుకుంది.రెండో రోజు ఆటకు వర్షం కారణంగా అంతరాయం కలిగింది. తిరిగి ఆట మొదలయ్యే సమయానికి జూరెల్ 95 పరుగులతో తన తొలి టెస్టు శతకానికి కేవలం ఐదు పరుగుల దూరంలో ఉన్నాడు. మహమ్మద్ సిరాజ్‌తో కలిసి ఇన్నింగ్స్ పునఃప్రారంభించిన జూరెల్.. సెంచరీ కోసం ఆచితూచి ఆడాడు. సింగిల్స్‌ను కట్టడి చేసేందుకు లంక ఫీల్డర్లు చుట్టూ మోహరించినా, జూరెల్ సంయమనం కోల్పోలేదు. దాదాపు 22 బంతుల నిరీక్షణ తర్వాత ఫెర్నాండో బౌలింగ్‌లో బంతిని బౌలర్ తల మీదుగా డ్రైవ్ చేసి, వేగంగా పరుగెత్తి శతకాన్ని పూర్తి చేసుకున్నాడు. ఈ క్రమంలో రనౌట్ ప్రమాదం నుంచి తృటిలో తప్పించుకున్నాడు. సెంచరీ పూర్తి కాగానే తన చేతిపై ఉన్న 'జై జవాన్, జై కిసాన్' అనే టాటూను చూపిస్తూ అభివాదం చేయడం ప్రత్యేకంగా నిలిచింది.శతకం పూర్తయ్యాక జూరెల్ తన దూకుడు పెంచాడు. ఫెర్నాండో బౌలింగ్‌లో లాంగ్-ఆన్ మీదుగా భారీ సిక్సర్ బాదాడు. మరోవైపు, 29 బంతులు ఆడిన సిరాజ్‌ను ప్రభాత్ జయసూర్య ఎల్బీడబ్ల్యూగా వెనక్కి పంపాడు. భారత్ తీసుకున్న రివ్యూ విఫలమైంది. అనంతరం క్రీజులోకి వచ్చిన ప్రసిద్ధ్ కృష్ణతో కలిసి జూరెల్ తన జోరు కొనసాగించాడు. ఫెర్నాండో బౌలింగ్‌లోనే డీప్ బ్యాక్‌వర్డ్ స్క్వేర్ లెగ్ మీదుగా మరో సిక్సర్ కొట్టాడు. ఆ తర్వాత ప్రసిద్ధ్ కవర్స్ మీదుగా ఫోర్ కొట్టడంతో భారత స్కోరు 500 మార్కును దాటింది. వెంటనే కెప్టెన్ శుభ్‌మన్ గిల్ ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేస్తున్నట్లు సంకేతాలిచ్చాడు.

ఈ ఇన్నింగ్స్‌లో జూరెల్ లోయర్ ఆర్డర్‌తో కలిసి కీలక భాగస్వామ్యాలు నెలకొల్పాడు. ముఖ్యంగా రిషభ్ పంత్ (63)తో కలిసి 112 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పడం విశేషం. శ్రీలంక బౌలర్లలో అసిత్ ఫెర్నాండో 106 పరుగులిచ్చి 4 వికెట్లతో సత్తా చాటగా, ప్రభాత్ జయసూర్య, కేశార నువంత రెండేసి వికెట్లు పడగొట్టారు. రెండో రోజు ఆట ముగియడానికి సుమారు గంట సమయం ఉండగా, శ్రీలంక తమ తొలి ఇన్నింగ్స్‌ను ప్రారంభించనుంది.

# మైదానంలో గొడవ.. జైస్వాల్, ఫెర్నాండోపై ఐసీసీ కఠిన చర్యలు

**జైస్వాల్, ఫెర్నాండో మ్యాచ్ ఫీజులో 25 శాతం కోత**
**ఇద్దరికీ చెరో డీమెరిట్ పాయింట్**
**ఐసీసీ ఆర్టికల్ 2.12 కింద చర్యలు**
**తమ తప్పును అంగీకరించిన ఇద్దరు ప్లేయర్లు**
**అధికారిక విచారణ లేకుండానే శిక్ష ఖరారు**



రెండో టెస్టు తొలి రోజే మైదానంలో చోటుచేసుకున్న వివాదంపై ఐసీసీ చర్యలు తీసుకుంది. భారత బ్యాటర్ యశస్వి జైస్వాల్, శ్రీలంక పేసర్ అసిత ఫెర్నాండోకు జరిమానా విధించింది. ఇద్దరి మ్యాచ్ ఫీజులో 25 శాతం కోత విధిస్తూ నిర్ణయం తీసుకుంది. చెరో డీమెరిట్ పాయింట్ కూడా ఇచ్చింది.

**ఏం జరిగిందంటే..**

'సింహాలీస్ స్పోర్ట్స్ క్లబ్' మైదానంలో జరుగుతున్న రెండో టెస్టు తొలి రోజున 17వ ఓవర్‌లో ఈ ఘటన జరిగింది. ఫెర్నాండో వేసిన బంతికి జైస్వాల్ బౌల్డ్ అయ్యాడు. పెవిలియన్‌కు వెళ్తున్న సమయంలో బౌలర్ ఏదో అన్నట్లు జైస్వాల్ భావించాడు. దీంతో తిరిగి వచ్చి ఫెర్నాండోతో వాగ్వాదానికి దిగాడు. ఈ క్రమంలో ఇద్దరూ దాదాపు తలలు తాకించుకున్నారు. వెంటనే సహచరులు జోక్యం చేసుకుని వారిని విడదీశారు.

**ఐసీసీ నిబంధన ఉల్లంఘన**

ఇద్దరూ ఐసీసీ ప్రవర్తనా నియమావళిలోని ఆర్టికల్ 2.12ను ఉల్లంఘించినట్లు తేలింది. అంతర్జాతీయ మ్యాచ్‌లో ఆటగాడు, సహాయక సిబ్బంది, అంపైర్, మ్యాచ్ రిఫరీ లేదా ఇతర వ్యక్తితో అనుచితంగా శారీరకంగా వ్యవహరించడాన్ని ఈ నిబంధన తప్పుబడుతుంది. మ్యాచ్ రిఫరీ ఆండీ పైక్రాఫ్ట్ ఈ శిక్షలను ప్రతిపాదించారు. జైస్వాల్, ఫెర్నాండో తప్పును అంగీకరించడంతో అధికారిక విచారణ అవసరం లేకుండానే చర్యలు ఖరారయ్యాయి. గత 24 నెలల్లో ఇద్దరికీ డీమెరిట్ పాయింట్లు లేకపోవడం గమనార్హం.


**జైస్వాల్‌కు భోగ్లే సూచన**

జైస్వాల్ తీరుపై క్రికెట్ వ్యాఖ్యాత హర్షా భోగ్లే స్పందించారు. ఔటైన తర్వాత జైస్వాల్ నేరుగా వెళ్లిపోవాల్సిందని సూచించారు. దీనిపై జైస్వాల్ ఘాటుగా స్పందించాడు. ఏం జరిగిందో తెలియకుండా తీర్పు ఇవ్వొద్దని కోరాడు. ఎవరైనా హద్దులు దాటితే భారత్ పోరాడుతుందని పేర్కొన్నాడు.

**కోటక్ ఏమన్నారంటే..**

భారత బ్యాటింగ్ కోచ్ సితాన్షు కోటక్ కూడా ఘటనపై స్పందించారు. ఆ సమయంలో భావోద్వేగాలు అదుపు తప్పి ఉండొచ్చన్నారు. అయితే ఫెర్నాండోకు అంత దగ్గరగా వెళ్లి శారీరకంగా తాకడం జైస్వాల్ చేయకూడదని స్పష్టం చేశారు.

# 19 ఏళ్ల తర్వాత పాకిస్థాన్‌కు భారత్?: 2027 సౌత్ ఏషియన్ గేమ్స్‌పై బిగ్ ట్విస్ట్!







కొలంబో నుంచి లాహోర్ వరకు స్పోర్ట్స్ సీన్ చాలా కలర్‌ఫుల్‌గా మారుతోంది భయ్యా. 2027 మార్చి 3 నుంచి 11వ తేదీ వరకు ఇస్లామాబాద్, లాహోర్, పెషావర్లలో జరగబోయే సౌత్ ఏషియన్ గేమ్స్‌కి భారత్ హాజరవుతుందనే వార్త ఇప్పుడు నెట్టింట్లో ఫుల్ ట్రెండింగ్‌గా మారింది. నీరజ్ చోప్రా వంటి స్టార్ అథ్లెట్లు పాకిస్థాన్‌లో ల్యాండ్ అయి ఈటె విసిరితే ఎలా ఉంటుందో అని లంక నుంచి పాక్ మీడియా వరకు అందరూ ఊహించుకుంటూ తెగ ప్రచారం చేసే పనిలో పడ్డారు. భారత్ తో సహా 7 దేశాలు పాల్గొనే ఈ మెగా టోర్నీ కోసం అప్పుడే కౌంట్‌డౌన్ స్టార్ట్ అయిపోయింది.26/11, పుల్వామా, పహల్గామ్ ఘటనల తర్వాత పాకిస్థాన్ పేరు వింటేనే ఇండియన్స్ వైబ్స్ పూర్తిగా పాడైపోయాయి. ఇస్లామాబాద్‌లో జరిగిన సౌత్ ఏషియా ఒలింపిక్ కౌన్సిల్ మీటింగ్‌కి బంగ్లాదేశ్, నేపాల్ వాళ్లు నేరుగా వెళ్తే, మన భారత డెలిగేషన్ మాత్రం మేము అటెండ్ అవుతాం కానీ కేవలం వర్చువల్ గానే అని చెప్పి షాక్ ఇచ్చింది. నేరుగా వెళ్లకుండానే మార్చి 3 నుంచి 11 తేదీల షెడ్యూల్‌కి డిజిటల్‌గా ఓకే చెప్పేశారు. విమానం ఎక్కకుండానే మీటింగ్ క్లోజ్ చేయడం చూసి పాక్ బోర్డు మెంబర్లు మైండ్ బ్లాంక్ అయ్యాయి.

**భారత్ స్పోర్ట్స్ పాలసీ:**

అసలు గొడవ లేకుండా టోర్నీలో ఆడటానికి భారత గవర్నమెంట్ దగ్గర ఒక పక్కా మాస్ రూల్ ఉంది. పాకిస్థాన్‌తో మనకి మాత్రమే డైరెక్ట్ మ్యాచ్ ఉండే అవకాశం లేదు. అదే 7--8 దేశాలు ఉండే మల్టీ-నేషన్ టోర్నీ అయితే... ఓకే చెప్పడం మన సింపుల్ లాజిక్. ఈ సీక్రెట్ పాలసీ వల్లే పాక్ టీమ్‌లు భారతదేశానికి రావడం, మనోళ్లు ఐసీసీ లేదా ఇలాంటి సౌత్ ఏషియన్ గేమ్స్ టోర్నీల్లో వాళ్లతో ఆడటం జరుగుతోంది. కాబట్టి 7 దేశాల ఈ ఈవెంట్‌లో ఇండియా ఆడటం పక్కా స్కెచ్‌లాగే అనిపిస్తోంది.

**అంతిమ నిర్ణయం మోడీ సర్కార్‌దే:**

అయితే ఇప్పుడున్న అసలైన సస్పెన్స్ ఏంటంటే.. పాకిస్థాన్ మీడియా ఎంత ఎగిరి గంతేసినా, అంతిమ నిర్ణయం మాత్రం భారత ప్రభుత్వం చేతిలోనే ఉంది. సెక్యూరిటీ వైబ్స్ సరిగ్గా లేకపోతే చివరి నిమిషంలో మనోళ్లు యూ-టర్న్ తీసుకునే ఛాన్స్ కూడా లేకపోలేదు. ఒకవేళ గ్రీన్ సిగ్నల్ వస్తే మాత్రం నీరజ్ చోప్రా విసిరే ఈటె పాకిస్థాన్ గ్రౌండ్లలో ల్యాండ్ అయి కొత్త రికార్డులు క్రియేట్ చేయడం ఖాయం. మరి 2027 నాటికి మన ప్లేయర్లు పాకిస్థాన్ ఫ్లైట్ ఎక్కుతారో లేక వర్చువల్‌గానే గుడ్ బై చెప్తారో చూడాలి మరీ.

Printed, published,and owned by kancherla Sandeep kumar. Published at Door. No. 19-57, Deendayalpuram, mudasarlova, Visakhapatanam, Andrapradesh 530040.
Printed at Sri Sai Ganga printer's and publications flat no. 504,Bharat towers, 5th lane, Dwarakanagar, Visakhapatanam,Andrapradesh 530016.
Editor. Kancherla Sandeep Kumar. RNI No. APTEL /2009/28868.PHONE No. 9966447776